కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
సోమవారం 10, జులై 2023 16 పేజీలు

## రాజన్నను దర్శించుకున్న మాజీ ఎస్ఎఫ్‌సి చైర్మన్ గొడిశెల రాజేశంగౌడ్



2లో...

# వరి సాగులో యాంత్రీకరణ

- ఖర్చు తక్కువ - ఆదాయం
- కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది
- వెద వరి సాగును ఆచరణలో పెట్టేందుకు

ప్రస్తుతం అనేక మోడల్స్‌లో సీడ్‌డ్రిల్స్ అందుబాటులో..



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** నేరుగా విత్తే వరి సాగుకూలీల కొరత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో రైతులకు సాగు కాస్తకష్టతరమౌతోంది. సమయానికి నారు మడులు సిద్ధం అవుతున్నప్పటికీకూలీల కొరత కారణంగా నాట్లు అనుకున్న సమయానికి వేయట్లేదు.దీంతో పంట వెనక్కి జరిగి తీరా వర్షాల పాలవుతోంది. కాబట్టి,వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి"సాగు చేయడం ఉత్తమం. వాతావరణ మార్పులు, రుతుపవనాల తాకిడిసరైన పంథాలో లేకపోవడం, కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, పొలందమ్ముకు పెరుగుతున్న ట్రాక్టర్ల కిరాయి, ఇతర పెట్టుబడి ఖర్చులన్నింటికీఈ విధానంతో చెక్ పెట్టొచ్చు. అంతే కాదు, లాభదాయకంగా సాగుచేయవచ్చు. సంప్రదాయ వరిసాగు విధానంలో నారు పెంచటం, నాట్లువేయటం తప్పనిసరి. పొలంలో నాట్లు పడేటప్పటికే ఎకరాకు 8వేలకుపైనే ఖర్చవుతుంది. కానీ, వెదజల్లే విధానం ద్వారా యాజమానే వడ్లనువెద జల్లుతాడు. కాబట్టి, కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది. ఫలితంగా రూ.6వేల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు తక్కువ ఖర్చుతో

2 లో..

## మైసమ్మగడ్డలో
# ఘనంగా పోచమ్మ బోనాలు



2లో...

గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

బోనమెత్తిన మహిళలు, పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బిజెపి మహిళా నేత శ్రావణి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆషాడమాసంలో అన్ని వర్గాల ప్రజలు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించి చల్లంగా చూడాలని,పంటలు సమృద్ధిగా పండి అందరినీ ఆరోగ్యంగా ఉండేలా దీవించాలని నైవేద్యం పెట్టి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటుండడంతో జగిత్యాల పట్టణంలో పోచమ్మ దేవాలయాల్లో మహిళలు సమర్పించిన బోనాల సందడి కనిపించింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో మహిళలు పోచమ్మతల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

# దిగిరాని ధర.. టమాట మంట

2లో...



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సామాన్యునికి అందుబాటులోకి రాకుండా రోజు రోజుకి టమాటా ధర పెరుగుతూనే ఉంది. టమాటా అయితే కిలో రూ.150 నుండి 200లకు విక్రయిస్తున్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన టమాటా పంటకు ధరలు గతంలో లేకపోవడంతో సాగుకోసం పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆందోళన చెందుతున్నారు.

## పొన్నం ప్రభాకర్
# హౌజ్ అరెస్టు

భారీగా మోహరించిన పోలీసులు

పోలీసుల కండ్లు గప్పి చేరుకున్న నరేందర్‌రెడ్డి



16లో...

# దిగిరాని ధర.. టమాట మంట

మొదటి పేజీ తురువాయి..

మార్కెట్లోనే చెత్తలో పారబోసి వెళ్లిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇప్పుడు మార్కెట్లో టమాటాకు ధర ఉన్న దిగుబడులు మాత్రం లేవు. సిరిసిల్ల మార్కెట్లోకి చుట్టుపక్కల గ్రామాలు తంగళపల్లి, మండేపల్లి, అంకుసాపూర్ చిన్న బోనాల రగుడు నుండే కాకుండా సిద్దిపేట జిల్లా గోపాలపూర్, జక్కాపూర్ నుండి కూడా రైతులు కూరగాయలు తీసుకొచ్చి విక్రయిస్తారు.



# రాజన్నను దర్శించుకున్న మాజీ ఎస్ఎఫ్‌సి చైర్మన్ గొడిశెల రాజేశంగౌడ్

మొదటి పేజీ తురువాయి..

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని మాజీ ఎస్ఎఫ్‌సి చైర్మన్ గొడిశెల రాజేశంగౌడ్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర శర్మ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వచనం గావించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# మైసమ్మగడ్డలో ఘనంగా పోచమ్మ బోనాలు

మొదటి పేజీ తురువాయి..







జగిత్యాల మైసమ్మగడ్డ విద్యానగర్ వాసులు ప్రతి ఏటా ఆషాడమాసంలో గ్రామ దేవతలైన పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన పిదప మైసమ్మ,లక్ష్మి దేవి తదితర దేవతలకు ఒడిబియ్యం పోసి ప్రత్యేక పూజలు చేస్తారు.అందులో భాగంగానే ఆదివారం మైసమ్మగడ్డ విద్యానగర్ వాసులు డిజెలు పెట్టి,డప్పు చప్పుళ్లతో ఇంటింటికి వెళ్లి మహిళలు భక్తి శ్రద్దలతో వండి,పసుపు,కుంకుమలు,వేప కొమ్మలతో అందంగా అలంకరించిన బోనాలను ఎదుర్కొని వచ్చి ఒకచోట పెట్టి అక్కడినుండి మహిళలంతా బోనాలు నెత్తిన పెట్టుకొని నృత్యాలతో విద్యానగర్ నుండి అన్నపూర్ణ చౌరస్తా మీదుగా పోచమ్మవాడలో కొలువై ఉన్న పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మహిళలు, భక్తులు, పిల్లలు,అందరూ మొక్కులు చెల్లించుకుంటారు. మహిళలు, స్థానిక కౌన్సిలర్ పద్మతో కలిసి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి బోనం ఎత్తి మహిళలతో కలిసి నృత్యం చేశారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌లు కార్యక్రమంలో పాల్గొనగా నిర్వాహకులు వారిని సన్మానించారు.జగిత్యాల రూరల్ ఎంపిపి పాలెపు రాజేంద్రప్రసాద్,రామాలయం చైర్మన్ కాశెట్టి తిరుపతి,నంచర్ల సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్,మాజీ సర్పంచ్ అమిరిశెట్టి మల్లారెడ్డి,సింగారావు,జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, మోటల సాయిలు,బొడ్డు మల్లయ్య, చిన్నారెడ్డి, నిర్వాహకులు, మోటల కృష్ణ,తాండ్ర సురేందర్,బల్గూరి రాజేశ్వర్‌రావు, సత్యంగౌడ్,వేముల ప్రభాకర్‌రెడ్డి, బట్టపెల్లి రాజేంధర్,చుక్క వేణుగోపాల్,ఎన్నం నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి,దేశవేణి శంకర్,తిర్మల్‌రావు,అత్తినేని శంకర్,జంగిలి గంగాధర్, శ్రీనివాస్‌రావు,చిరంజీవి,సిద్దం మురళి,శ్రీపతి తిరుపతి,జంగిలి ధర్మేంధర్, చిర్నేని శేఖర్,సజ్జనం గంగాధర్,భీష్మాచారి,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# నేరుగా విత్తే వరి

మొదటి పేజీ తరువాయి



నాలుగు నెలల్లో కోతకు వచ్చే మెట్ట వరి సాగు చేపడితే రైతులకు ఆర్థికంగానే కాకుండాఅనేక ఇతర ప్రయోజనాలు కూడా నెరవేరుతాయని నిపుణులు చెబుతున్నారు. సేంద్రియ మెట్ట వరిసాగుపై సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల గుంజలురు గ్రామంలో ఇటీవల రైతులకు శిక్షణఇవ్వటంతో పాటు క్షేత్రస్థాయిలో సీడ్ డ్రిల్తో విత్తనం వేసి చూపించారు. అంతర్జాతీయ వరి పరిశోధనాసంస్థ (ఐఆర్ఆర్ఐ), సుస్థిర వ్యవసాయ కేంద్రం (సిఎస్ఎ), ఆదర్శ ఎనబావి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ,డా. రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెట్ట వరి సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. విరస్వామి ద్వారా సేంద్రియ మెట్ట వరి సాగు తీరుతెన్నుల గురించి ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.సేంద్రియ మెట్ట వరి సాగు మేలుసాంప్రదాయ పద్ధతిలో దమ్ముచేసి నాట్లు వేసినీరు నిల్వగట్టడం వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు మూడువారాలు ఆలస్యం కావడంతో మెట్ట వరి సాగువైపు రైతులు దృష్టిసా రు.వరిసాగు వలన అనేక లాభాలు ఉన్నాయి. అధిక కూలీల ఖర్చు, భూగర్భ జలాల వినియోగంఎక్కువ కావటం, భూమి చౌడుబారడం, మిథైన్‌విషవాయువు విడుదలై వాతావరణం వేడెక్కడంవంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం మెట్ట వరి సాగు.బోర్ల కింద వరి సాగు చేసే రైతులకు మెట్టవరి సాగు అనువైనది. దీర్ఘకాలిక(180 రోజుల) పంట అయిన పత్తి సాగు నచ్చక కొందరురైతులు మెట్ట వరి సాగు చేపడుతున్నారు.స్వల్ప, మధ్యకాలిక (120–140 రోజులు)సన్నరకం వరి రకాలను మెట్ట పొలాల్లో ఆరుతడి పంటగా సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.? సాధారణ వరి సాగులో భూసారం దెబ్బతినటమే కాకుండా చౌడుబారుతుంది. చౌడు వల్లనీరు నిల్వ ఉండి, కలుపు సమస్య తీవ్రమవుతుంది. సాధారణ వరి సాగుతో పోల్చినప్పుడు నీటి వాడకాన్ని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి మెట్ట వరి పద్ధతి ఉపకరిస్తుంది.సేంద్రియ పద్ధతులు పాటించి మెట్ట వరి సాగుచేస్తే మరింత ప్రయోజనం.? మెట్ట వరి సాగు వల్ల 60–70% కూలీల ఖర్చుతగ్గుతుంది. నారుమళ్లు పోయటం, నాట్లువేయటం ఉండదు కాబట్టి కూలీల అవసరం,ఖర్చు భారీగా తగ్గుతాయి. మహిళా రైతులు బురదలో నడుము వంచి చేయాల్సిన చాకిరీ తప్పుతుంది. వారి పాదాలు బురదలో నానాల్సిన అవసరం ఉండదు కాబట్టి ఆరోగ్యంగా ఉంటారు.పంట వేరు వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది కాబట్టిపురుగులు, తెగుళ్ల బెడద తక్కువగా ఉంటుంది.నీటిలో నిల్వగట్టే పద్ధతిలో వేరు వ్యవస్థ బలహీనంగా ఉంటుంది కాబట్టి చీడపీడల బెడద కూడాఎక్కువ.? మెట్ట వరి సాగుకు నల్లరేగడి నేలలు అనువుకాదు. ఎర్ర నేలలు లేదా మధ్యస్థ నేలలు అనుకూలం. సేంద్రియ పద్ధతుల్లో సాగుకు దుక్కిలోఎకరానికి 4 క్వింటాళ్ల పశువుల ఎరువు వేసి, అజా? ట్రాక్టరుకు అనుసంధానం చేసిన సీడ్ డ్రిల్తో మెట్ట వరి విత్తుకోవాలిటోబాక్టర్తో విత్తన శుద్ధి చేసి, ఆ తడి ఆరినతర్వాత విత్తుకోవాలి.ఒగిఇ? మెట్ట పద్ధతిలో ట్రాక్టర్కు అనుసంధానం చేసినసీడ్ డ్రిల్ ద్వారా లేదా ఎద్దులతో గొర్రు ద్వారావరుసలుగా వారిని పొడి నేలలో విత్తుకోవాలి.వరుసల మధ్య అడుగు దూరం ఉంటుంది. 8వరుసలు విత్తే పెద్ద సీడ్ డ్రిల్ ద్వారా గంట సేపట్లోనే ఎకరంలో విత్తనం వేసే పనిని పూర్తిచేయొచ్చు. ఎకరానికి 10–15 కిలోల విత్తనం సరిపోతుంది.? దుక్కి, చదును చేసి పొడి మట్టిలో విత్తుకోవాలి.విత్తనం 2 అంగుళాల లోతులో పడాలి. అంతకన్నా లోతులో వేస్తే మొలక శాతం తగ్గుతుంది.విత్తిన తర్వాత 4–5 రోజులు వర్షం పడకపోయినాపర్వాలేదు. మట్టిలో తేమ పూర్తిగా ఆరిపోకుండాచూసుకోవాలి. మరీ అవసరమైతే నీటి తడిఇవ్వాలి.? సేంద్రియ మెట్ట వరిలో 40–45 రోజుల వరకుకలుపు మొలుస్తుంటుంది. సైకిల్ గొర్రు, వీడర్లతోకలుపును అదుపులో ఉంచాలి. మెట్ట వరి సాగు చేసిన మహిళా రైతునేలల్లో కలుపు నిర్మూలన కష్టం. ఎర్రనేలల్లో కలుపు తీయటం తేలిక.? వర్షాధార వరి సాగులో మట్టిలో॥ తేమ ఆరిపోకుండా చూసుకోవాలి. పంటపాలుపోసుకునే/పొట్ట దశలో వర్షం పడకపోతే విధిగా నీటి తడి ఇవ్వాలి.? సేంద్రియ మెట్ట వరి సాగులోమొదటి నుంచీ ప్రతి 20–25 రోజులకోసారి ద్రవజీవామృతాన్ని కలిపిన 7–15 రోజులో) ఎకరానికి 200 లీటర్లు పిచికారీ చేయాలి.కనీసం 4 సార్లు చల్లాలి. ఇది వీలుకాకపోతే,ప్రతి 20–25 రోజులకోసారి ఎకరానికి 400కిలోల వర్మీ కంపోస్టు చల్లాలి.? కాండం తొలిచే పురుగు, సుడిదోమను కనిపెట్టిఉండాలి. చీడపీడలు కనిపిస్తే సేంద్రియ కషాయాలు చల్లాలి. ఎర్రనేలల్లో మెట్టసాగులో చెదలు సమస్య కూడారావచ్చు. ఎకరానికి రెండులీటర్ల వేపనూనెను 10 కిలోలఇసుకలో కలిపి ఒకసారిచల్లాలి. నేరుగా విత్తే వరి సాగుకూలీల కొరత రోజురోజుకీ పెరుగుతోంది. దీంతో రైతులకు సాగు కాస్తకష్టతరమౌతోంది. సమయానికి నారు మడులు సిద్ధం అవుతున్నప్పటికీకూలీల కొరత కారణంగా నాట్లు అనుకున్న సమయానికి వేయట్లేదు.దీంతో పంట వెనక్కి జరిగి తీరా వర్షాల పాలవుతోంది. కాబట్టి,వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి"సాగు చేయడం ఉత్తమం. వాతావరణ మార్పులు, రుతుపవనాల తాకిడిసరైన పంథాలో లేకపోవడం, కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, పొలందమ్ముకు పెరుగుతున్న ట్రాక్టర్ల కిరాయి, ఇతర పెట్టుబడి ఖర్చులన్నింటికీఈ విధానంతో చెక్ పెట్టొచ్చు. అంతే కాదు, లాభదాయకంగా సాగుచేయవచ్చు.సంప్రదాయ వరిసాగు విధానంలో నారు పెంచటం, నాట్లువేయటం తప్పనిసరి. పొలంలో నాట్లు పడేటప్పటికే ఎకరాకు 8వేలకుపైనే ఖర్చవుతుంది. కానీ, వెదజల్లే విధానం ద్వారా యాజమానే వడ్లనువెద జల్లుతాడు. కాబట్టి, కేవలం విత్తనపు వడ్లకు మాత్రమే ఖర్చవుతుంది.ఫలితంగా రూ.6వేల వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు. ఈ విధానాన్నిఏరోబిక్ రైస్ అంటారు. నారు, నాట్లతో పని లేకుండా విత్తనాన్నిపొలంలో సీడ్ డ్రిల్తో నేరుగా వెద పెట్టుకోవచ్చు. విత్తిన 20 రోజులకుమొక్క రెండు మూడు ఆకుల దశలో నీరు పెట్టి, మెట్ట వరిని తిరిగిమాగాణి వరిగా మార్చుకోవచ్చు. వరుసల్లో మొక్కలు ఉంటాయి. కాబట్టి,యాజమాన్యం కూడా సులభంగా ఉంటుం



# ఐక్యతా రాగంతో గర్జించిన ముస్తాబాద్ గౌడ కులస్తులు

**- ఆత్మీయ సమ్మేళనంలో కీలక నిర్ణయాలు**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల గౌడ ఆత్మీయ సమ్మేళనం పేరుతో నిర్వహించిన కార్యక్రమం సుమారు వెయ్యి మందితో విజయవంతం అయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిన తరువాత ముస్తాబాద్ మండల గౌడ సంఘం సోదరులు ఆత్మీయ సమ్మేళనం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకొని మాతృశ్రీ గార్డెన్ నుంచి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వరకు సుమారు వెయ్యి మందితో ర్యాలీగా బయలు దేరి ఐక్యతా రాగంతో జై గౌడ నినాదంతో దిక్కులు పిక్కటిల్లేలా గర్జించిన గౌడ సోదరుల ఐక్యతను చూసి సబ్బండ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మండలంలో ఇంత పెద్ద సంఖ్యలో గౌడ సామాజిక వర్గం ఉందా అని పలువురు ముచ్చటించుకున్నారు. ర్యాలీలో డిజె మోతలతో టపాకాయల చప్పుళ్లతో గీత కార్మికుల వేషాధారణ మధ్య ర్యాలీ సాగి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, వీరనారి చాకలి అయిలమ్మ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జోతి బాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి ఘన నివాళి అర్పించారు. మాతృశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వేదికపై కుల దైవం



రేణుకా మాత, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటాలకు మండలంలోని గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు పూలమాలలు సమర్పించి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సినిమా రూపకర్త జైహింద్ గౌడ్, జై గౌడ ఉద్యమ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్‌లు జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గౌడ జాతి పుట్టుక, కౌండిన్య గోత్ర చరిత్ర, గౌడ ఐక్యత గూర్చి పలువురు వక్తలు ప్రసంగించారు. తదుపరి ఐక్యతతో సాధించుకోవాల్సిన ముఖ్యమైన డిమాండ్లపై అవగాహన కల్పించి, రానున్న రోజుల్లో ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా కృషి చేసి తమ హక్కులను సాధించుకోవాలని, ఆపద సంపదలలో పార్టీలకు అతీతంగా తోడుగా నిలవాలని తీర్మాణించుకున్నారు. కార్యక్రమం ఆసాంతం జై గౌడ నినాదాలతో హోరెత్తగా సింగర్ బుర్ర సతీష్ గౌడ్ నేతృత్వంలో కళాకారులు ఉర్రూతలూగించారు. మండలంలో పదవ తరగతిలో 10 జిపిఎ సాధించిన గున్నాల వైష్ణవిని బుర్ర ఎల్లాగౌడ్, మల్లమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బిక్షపతి పది వేల నూటా పదహారు రూపాయల పారితోషికం ఇచ్చి శాలువాతో సన్మానించారు. తదుపరి గౌడ సామాజిక వేత్తలను, నాయకులను, కార్యక్రమ నిర్వహకులను ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సమావేశం విజయ వంతం కావడం పట్ల గౌడ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆసాంతంమాజీ జడ్పిటిసి మేరుగు యాదగిరి గౌడ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మేరుగు రాజేశం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ వేముల రవీందర్ గౌడ్, మేరుగు అంజా గౌడ్, పదిర బాలగౌడ్‌లు పర్యవేక్షించగా, ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు కదిరే బాలరాజు గౌడ్‌తోపాటు కార్యనిర్వహణ సభ్యులు కదిరే స్వామి గౌడ్, కోల కృష్ణ గౌడ్, గుండెల్లి శ్రీనివాస్, నాగుల నవీన్ గౌడ్, గున్నాల వెంకటస్వామి గౌడ్, గున్నాల రాజ్‌కుమార్ గౌడ్, ఉపేంద్ర గ్రౌడ్, పల్లె సత్యం గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక వేత్త కొండ శ్రీనివాస్ గౌడ్‌కు మండల గౌడ సంఘం సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన సమాజ సేవకుడు, సామాజిక వేత్త కొండ శ్రీనివాస్ గౌడ్ కరోనా సమయంలో ప్రజలకు చేసిన అశేష సేవలు, నిరుపేదలకు చేసిన సహాయాలను గుర్తించి ఢిల్లీలో అవార్డు అందుకున్న సందర్భాన్ని గుర్తు చేస్తూ మండల గౌడ సంఘం నాయకులు వారి సేవలను కొనియాడి, ఆత్మీయ సమ్మేళన వేదికపై శ్రీనివాస్ గౌడ్‌ను ఖరతాల ధ్వనుల మధ్య శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ నాపై మండల గౌడ సంఘం చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

# అన్ని వర్గాలకు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అన్ని వర్గాలకు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో అసంఘటిత కార్మిక సదస్సును ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు కూలీలకు కనీస పని దినాలను 200 రోజులకు, కనీస రోజు వారీ వేతనం 400లకు పెంచుతామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులను చిన్న చూపు చూస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, అంతేగాకుండా త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మిక డిక్లరేషన్ ప్రకటించబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్మిక డిక్లరేషన్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోటి ఇరవై లక్షల మంది లబ్ధి పొందుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రాగానే నెరవేర్చే కొన్ని హామీలను ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టియుసి కార్యదర్శి పూసాల తిరుపతి, జిల్లా అధ్యక్షులు



వడ్డెపల్లి దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, వంగ లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, సదానందం, బర్ల మనోహర్, గుడేటి శ్రీనివాస్, సాగర్, ఆంజనేయులు, స్వప్న, సత్యనారాయణ, తాటి రాజయ్య, అశోక్ చక్రవర్తి, శారద తదితరులున్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



జనగామ గ్రామ శివారులో దళితుల భూములను దౌర్జన్యంగా చదును చేయించి, పంట నష్టం కలుగజేసిన సింగరేణి అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్లు గద్దల శశిభూషణ్, పోగుల రంగయ్య, గొర్రె నర్సింగ రావులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళితే న్యాయం చేయాల్సిన పోలీసులు బాధితులపైనే కేసు పెడతానని బెదిరించడం సరైంది కాదని, ఈ విషయంలో రామగుండం సిపిని, గోదావరిఖని ఎసిపిని కలిసి సంబంధిత పోలీస్ అధికారులపై ఫిర్యాదు చేస్తామని అన్నారు. దళిత రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని, అవసరమైతే నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# గోరింటాకు వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలను ఆదివారం మహిళలు వైభవంగా నిర్వహించుకున్నారు. డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు హాజరై ఆషాడ మాస ప్రత్యేకతను, గోరింటాకు విశిష్టతను వివరించారు. మహిళలు పాల్గొని చేతులకు గోరింటాకు పెట్టుకొని ఆట పాటలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో శారద, స్వరూప, నిర్మల, అరుణ, పద్మ, స్వాతి, శైలజ, సరిత, పద్మ, స్వప్న, జయ తదితరులటున్నారు.

# జనంలోకి జనసేన

గోదావరిఖని, ప్రభాతవార్త.

జనసేన పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి మూల హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఆదివారం జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రధాన చౌరస్తా వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చౌరస్తా నుంచి, లక్ష్మినగర్ ఏరియా వరకు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, జనసేన సిద్ధాంతాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు రావుల సాయిక్రిష్ణ, గోపికృష్ణ, ఏముర్ల రంజిత్, ఉదయ్ రెడ్డి, మంథని శ్రావణ్, మంగ, మేకల సంతోష్, రాసూరి హరిక్రిష్ణ, వడ్డెపల్లి రాకేష్, రావుల పవన్, బండారి తిరుపతి, మోతె రవి కాంత్, మనోజ్, పొట్ల శశాంక్, అజయ్, అశ్రిత్, పవన్ తదితరులున్నారు.



# నిర్బంధ వ్యతిరేక వేదిక రౌండ్ టేబుల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్బంధ వ్యతిరేక వేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తాడ్వాయి కుట్ర కేసుతోపాటు, దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులపై, మేధావులపై పెట్టిన ఉపా కేసులు ఎత్తి వేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, ఎన్ఐఎ రద్దు చేయాలని, ఎన్నికల్లో పాల్గొనే అన్ని రాజకీయ పార్టీలు తమ మెనిఫెస్టోలో ఉపా చట్టాన్ని రద్దు చేస్తామని ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్‌చేశారు. ముఖ్య వక్తలుగా ఈ సమావేశంలో నాయకులు పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్, పుల్ల సుచరిత, సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి రవి పాల్గొనగా, జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విశ్వనాథ్, ముడిమడుగుల మల్లన్న, జి.రాములు, తోకల రమేష్, జూపాక శ్రీనివాస్, లెనిన్, ఏలేశ్వరం వెంకటేష్, బాలసాని రాజన్న, ఐ.క్రిష్ణ, డాక్టర్ జెవిరాజు, గాండ్ల మల్లేష్, పొన్నం రాయమల్లు, ఈ.రాయపోశం, పోషన్న, హేమ, ప్రియదర్శిని తదితరులున్నారు.

# ఘనంగా గుండెలమ్మ జాతర



కోరుట్ల రూరల్ : మండలంలోని కల్లూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్ఎస్‌జీ సర్వేను కోరుట్ల మండల ఎంపీడీఓ శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ సోక్ ఫిట్ నిర్మాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనతడుపు అంజయ్య, పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ ప్రమోదర్, ఐకేపీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామంలో గుండెలమ్మ జాతర, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గుండెలమ్మ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి, ఆటపాటలతో ఆలయానికి తీసుకొని వచ్చి ఆలయంలో ప్రతిష్టాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికెల్లా మల్లారెడ్డి, ఉప సర్పంచ్ బినావేని రాజేష్, ఎంపీటీసీ కారుకూరి నర్సయ్య, మాజీ సర్పంచ్ పూదరి నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఘనంగా పోచమ్మ బోనాలు

కోరుట్ల రూరల్ : మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్థులు బోనాలు నెత్తిన పెట్టుకొని ఆలయానికి ఊరేగింపుగా వచ్చి అమ్మవారి సమర్పించారు. ఆలయంలో అమ్మవారి పెద్ద సంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుక్కారాంగౌడ్, వార్డు సభ్యులు రాజు, ప్రశాంత్, శేఖర్, ఆనందం, నర్సయ్య, లింబాద్రి, భక్తులు పాల్గొన్నారు.

### ఎస్ఎస్‌జీ సర్వే పరిశీలన

## ఘనంగా లయన్స్ క్లబ్, కోటి నవదుర్గా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోరుట్ల కోటి నవదురా్గ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం స్థానిక సీఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఇన్స్టాలేషన్ అధికారిగా జిల్లా 320జీ ప్రథమ గవర్నర్ లయన్ చిదుర సురేష్, జిల్లా నాయకులు ఎం.రమణారెడ్డి డీసీఎస్, కెప్టెన్ మధుసూదన్, మోర భద్రేశం, జోన్ చైర్మెన్ అల్లాడి శోభల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కోరుట్ల అధ్యక్షునిగా వనపర్తి చంద్రమోహన్, కార్యదర్శిగా కుందారపు మహేందర్, కోశాధికారిగా కొండబత్తిని అనంతకృష్ణ ప్రసాద్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళా క్లబ్ కోరుట్ల కోటి నవదుర్గా అధ్యక్షురాలిగా వనపర్తి రమ్య, కార్యదర్శిగా కుందారపు ప్రేమలత, కోశాధికారిగా కొండబత్తిని రాధికలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ సీనియర్లు గంద్ర దిలీప్‌రావు, గుంటుక చంద్రప్రకాశ్, ఆడెపు మధు, అన్నం అనీల్, అల్లాడి ప్రవీణ్, చాప కిశోర్, ఎలిమిల్ల ఉషాకిరణ్, పోతని ప్రవీణ్, గుంటుక సురేష్, మంచాల జగన్, గంద్ర అజయ్‌రావు, గుంటుక మహేష్, శ్రీనివాస్, సుధాకర్, రమేష్, నరేష్, గంగాధర్, లక్ష్మారెడి , రవీందర్, నారాయణ, జీవన్‌రెడ్డి, గుణాకర్‌రెడ్డి, శంకర్, నరేందర్, వెంకటేష్, భూమారెడ్డి, రాములు, వెంకటేశ్, వెంకటరమణ, రాధకిషన్, విద్యాసాగర్, రవీందర్, భూషణ్, నారాయణ, రమేష్, గుంటుక కవిత, చాప వందన, ఆడెపు కమల, కనపర్తి రమ, హిమబిందు, రాధిక, శ్రీలత, గీత, నవ్య, ప్రసన్న, రజని, సుజాత, భారతి, రోజరమణి, ప్రసన్న, వందన తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు

**- రానున్నది కాంగ్రెస్ పాలనే - పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అవినీతిమయమైన బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. దేశంలో, రాష్ట్రంలో, రామగుండంలో రానున్నది కాంగ్రెస్ పాలనేనని ఆయన అన్నారు. 23వడివిజన్ పరిధి అంబేద్కర్ కాలనీ యువకులు ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో యువజన నాయకులు ముచ్చకుర్తి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, యువ కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో పాలన అవినీతిమయం అయ్యిందని, రాబోయే ఎన్నికల్లో రామగుండంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు పెగడపల్లి మధు, ఈదునూరి శ్రీకాంత్, వంశీ, ప్రభాకర్, ప్రణయ్, అభిషేక్, రాజేష్, సాయి, మరో 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు మరీద్ మురళీక్రిష్ణ, ప్రకాశం, మల్లేశం, ఉప్పుల సురేష్, కంక రాజు, మణి తదితరులున్నారు.

## 4వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

**- సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదు**

ముత్తారం, ప్రభాతవార్త.




గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె ముత్తారం మండలంలో ఆదివారం 4వ రోజుకు చేరుకుంది. వేతనాల పెంచాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్‌తో చేపట్టిన ఈ సమ్మెలో మండలంలోని కారోబార్లు, పంచాయతీ సిబ్బంది సమ్మె శిబిరంలో కూర్చొని నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19వేలు వేతనంగా చెల్లించాలని, ఆలోపు జీవో 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు రూ.19,500 రూపాయలు చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి 10లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వ చెల్లించాలని, సిబ్బందికి పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూలీ కల్పించాలని డిమాండ్ చేశారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏబీవీపీ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ ఏబీవీపీ 1949జూలై 9న డిల్లీ యూనివర్సిటీలో పురుడుపోసుకొని, దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్‌గా విరాజిల్లుతుందన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తనదైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ మామిడిప్లి పవన్, సంజీవ్, మహాదేవ్, తరుణ్, మాసం వినయ్, మాడవేని పవన్, సూరజ్, సాయిప్రసాద్, ఏబీవీపీ పూర్వ విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగపుత్రులతో కొమొరెడ్డి కరం చంద్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్, కొమొరెడ్డి విజయ్ ఆజాద్‌లు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా గంగపుత్రులకు సంబంధించిన గ్రామ శివారులోని చెరువు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని కరం దృష్టికి తీసుకెళ్లగా, అందుకు సంబంధించిన ఫిర్యాదు కాఫీలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతానని హామి ఇచ్చారు. అధికారులు స్పందించనిచో న్యాయపరమైన చర్యలకు కోర్టును ఆశ్రయిచి న్యాయం చేస్తానాన్నరు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్వరాభి అశోక్, మైనార్టీ నాయకులు ఎండి.ఖలీద్, ఎండి.రజాక్, లకృతి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బోనాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులంతా పెద్ద ఎతు్తన బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొకు్కలు తీరుకున్నారు. పాడి, పంట, గొడ్డుగోదా, పిల్ల పాపలు సల్లంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజల సుబిక్షంగా ఉండాలని మొక్కులుతీర్చుకున్నారు. విశ్వబ్రాహ్మణసంఘ సభ్యులతో పాటూ పలు కుల సంఘాలకు చెందిన వారు అమ్మవారికి బోనాలు సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్కాకుల శ్రీనివాస్, చెక్కపల్లి రాజం, సద్గురు. లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, విజయ్, సురేష్, అర్చకులు సుదర్శన్ తదతరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## సిడిని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 45వ వార్డు రాంబజార్‌కు చెందిన లవంగ రాజేంధర్,లవంగ శ్రీనివాస్,క్రాంతి దగడ్,లవంగ గంగాధర్,భానుకా భాస్కర్,లవంగ నాగరాజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌పై రూపొందించిన సాంగ్ సిడిని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు బోడ్ల జగదీష్,ఎంపిపి రాజేంద్రప్రసాద్,నాయకులు శీలం ప్రవీణ్,దాసరి ప్రవీణ్,పట్టణ బిసి సెల్ లవంగ రాజేంధర్,యూత్ అధ్యక్షులు గిరి,ఉప అధ్యక్షులు బోంగోని పవన్,ఏనుగుల రాజు,నాయకులు ప్రశాంత్,పిస్క రాజు,కవేటి నవీన్,భరత్,బోగ అరవింద్,పెండెం గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేధిస్తున్న కొడుకు,కోడలుపై చర్యలకు ఆర్డీవో ఆదేశాలు

జగిత్యాల,ప్రభాతవార్త :

కన్న తల్లిదండ్రులను ఆస్తి కోసం,డబ్బు కోసం వేధిస్తున్న కొడుకు,కోడలుపై చట్టపర చర్యలు తీసుకోవాలని జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్‌డి మాధురి జగిత్యాల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.జగిత్యాల పట్టణం తులసినగర్‌కు చెందిన మెరుగు భూలక్ష్మి,మెరుగు రాజన్న అనే వృద్ధ దంపతులను ఆమె చిన్న కొడుకు,కోడలు ఎలాంటి పోషణ ఖర్చులు ఇవ్వకపోగా,వారిని వారి ఇంట్లోనే ఉంటూ ప్రతి రోజు తిడుతూ,కొడుతూ డబ్బులు ఇవ్వాలని లేకపోతే చంపేస్తామని వేధింపులకు గురిచేస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,సంఘ ప్రతినిధుల సహకారంతో వయోధికుల సంరక్షణ చట్టం కింద ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు విచారణ జరిపిన ఆర్డీవో మెరుగు భూలక్ష్మి,రాజన్న దంపతులకు తగు భద్రత కల్పించాలని,వేధింపులకు గురిచేస్తున్న కొడుకు,కోడలుపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు.

## కోరిన కోరికలు తీర్చే అమ్మ పెద్దమ్మతల్లి

కడెం, ప్రభాతవార్త :

ఆషాడమాసం ఆదివారం రోజున కడెం మండలంలోని సింగాపూర్ గ్రామంనందు గల పెద్దమ్మతల్లి ఆలయం వద్ద భక్తులు వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుంచి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు వనభోజనాలకు వెళ్తున్న సమయం ఇది. ఇదే సమయంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పెద్దమ్మతల్లి ఆలయం వద్ద నిర్వహిస్తారని, తమ తమ మొక్కులు తీర్చుకుంటారని భక్తులు తెలిపారు.

## పార్డి(బి) గ్రామంలోని రాజరాజేశ్వరాలయంలో సప్తహా: కార్యక్రమం

కుభీర్, ప్రభాతవార్త :

పార్డీ(బి) గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం రోజు సప్తహా: కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. సప్తహా కార్యక్రమం క్రమంగా ఏడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఏడురోజులు ప్రతీ ఒక్కరు అన్న దానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు వి.మోహన్, ఉపాధ్యక్షులు పేరి సురేష్, క్యాషియర్ బిజ్జం సురేష్, ఆలయ కమిటి సభ్యులు, సర్పంచ్,

# అబ్బాపూర్ గ్రామంలో యువజన విభాగం సమావేశం

### మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి యువజన విభాగం అధ్యక్షులు చెవుల రవీంధర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో బిఆర్‌ఎస్ గొల్లపల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు చెవుల రవీంధర్ ఆధ్వర్యంలో తెరాస యువజన విభాగం సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో యువజన విభాగం అధ్యక్షులు చెవుల రవీంధర్ మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామానికి చిల్వాకోడూర్ నుండి స్తంభంపెల్లి రోడ్డుకు పనులకు రూ.16 కోట్లు,డెవలప్మెంట్ వర్క్స్ రూ.1 కోటి,కళ్యాణ లక్ష్మి ద్వారా రూ.1.16 కోట్లు,పెన్షన్లల ద్వారా నెలకు రూ.2.16 కోట్లు,సిఎంఆర్‌ఎఫ్ ఇప్పటి వరకు రూ.12.93



లక్షలు, ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతంలో లబ్ది పొందిన రూ.5.40 లక్షలు,హ్యాండీ క్యాప్డ్ వెల్ఫేర్ ద్వారా లబ్ది పొందిన రూ.2 లక్షలు,రైతుబంధు ద్వారా రూ.30.93 లక్షలు,రైతుభీమా ద్వారా రూ.15 లక్షలు,కెసిఆర్ కిట్టు ద్వారా రూ.10.40 లక్షలు,గీతా కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ఇప్పటి వరకు లబ్దిపొందారని తెలిపారు.గత 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధర్మపురి నియోజక వర్గం చాలా అభివృద్ధి చెందిందని, అభివృద్ధి చేసే నాయకుడు మన కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, గొల్లపల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లం రమేష్,మండల యూత్ కన్వీనర్ కిష్టంపేట రాంచందర్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ముస్కు లింగారెడ్డి, ఉపాధ్యాక్షులు మాదాసు తిరుపతి, యూత్ ఉపా ధ్యాక్షులు కూన రాజేంధర్, ఎస్సీ సెల్ అధ్య క్షులు మ్యాదరి రమేష్, సీనియర్ నాయ కులు జనుప వెంకటేష్, అబ్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు మీన్ కుమార్, యూత్ అధ్యక్షులు బొడ్ల గంగాధర్, జక్కుల వెంకన్న, లక్కం శ్రీను,గ్రామ యూత్, బి ఆర్‌ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్దుల,పిల్లల ఆశ్రమానికి రూ.5 వేలు అందజేత

జగిత్యాల,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన, శివనగర్ కాలనీలో ఉన్న శివ గాయత్రి అనాథ వృద్దుల,పిల్లల ఆశ్రమానికి కీ.శే సందిరి రాజేశం గారి స్మారకార్థం జగిత్యాల పట్టణానికి చెందిన వారి కూతురు- అల్లుడు,బ్రహ్మాండబేరీ రేఖ- రవిచంద్రలు ఆశ్రమానికి వచ్చి రూ.5 వేలు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివ్‌శంకర్‌కు అందించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మాండభేరీ హాసిని,బాపురెడ్డి, సుదర్శన్, సత్తయ్య, సునీత,ఎనుగుర్తి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణనను వెంటనే ప్రారంభించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణనను వెంటనే ప్రారంభించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో బీసీ కుటుంబాలు ఎన్ని ఉన్నాయి, బీసీ జనాభా ఎంత ఉంది అనేది చేయ్యడం జరిగిందని ఆయన అన్నారు. బీసీ జనగణన వల్ల ముఖ్యంగా బీసీ యువత విద్యార్థులు కూడా విద్య, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు సాగుతారని ఆయన అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ జనగణనను చేపట్టాలని అన్నారు.

## నా జీవితం ప్రజాసేవకే అంకితం

### - ఆజ్మీర శ్యామ్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఇకనై నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని, ఎళ్లవేళలా పూర్తిస్థాయిలో ప్రజలతోనే కలిసి నడుస్తానని, వారి కష్టాల్లో తోడుగా ఉంటానని, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం మాజీ అధ్యక్షులు జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి ఆజ్మీర శ్యామ్ నాయక్ అన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని ఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ, ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖానాయక్ మాట్లాడుతూ శ్యాం నాయక్ దర్శనీకత కలిగిన నాయకుడని, ఆయన ముందుచూపు, దిశా నిర్దేశం వలననే తాను ఎమ్మెల్యేగా గుర్తింపు ఎదిగానని, ఆయన నా జీవిత భాగస్వామి కావడం నా ధన్యతగా బావిస్తున్నానని తెలిపారు. యువతను ఈ అంకం రాజేంధర్, మార్కెట్ కమిటి చైర్మెన్ పుప్పాల శంకర్, జడ్పిటిసి ఆకుల వెంగాగౌడ్, ఎంపిపి మోహిత్, వైస్ ఎంపిపి వాల్‌సింగ్, మాజీ జడ్పిటిసి రాతోడ్ రామునాయక్, చిట్టిమల్ల భరత్, పలు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు

### - గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్

కడెం, ప్రభాతవార్త :

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు నిర్మల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా కడెం మండలం ఎంపిడివో కార్యా లయం ముందు 4 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. కార్మికులను ఉద్దేశించి గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుంచి గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్‌సిని వర్తింపచేయాలని పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మేము నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను, ప్రభుత్వ కార్యా లయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని వారిని వేసింది తప్పా వేతనాలను చెల్లించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదు. జీవో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పనిభద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చివేసి పనిభారాన్ని పెంచింది. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సురెన్స్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోగా గ్రామపంచాయతీ కారఇ్మకులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సురెన్స్, సౌకర్యాలు కల్పించాలని ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు చెల్లించాలని 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

**అనంతరం బొమ్మెన సురేష్ మాట్లాడుతూ..సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి :**

కారఇ్మక సంఘాలను కలుపుకుని జూలై 6వ తేది నుంచి గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారని తెలియజేశారు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలుచేసి గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం చొరవచూపాలని హెచ్చరిస్తున్నామన్నారు. నాలుగోరోజుకు సమ్మె చేరుకున్న సందర్భంగా గ్రామాలలో సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు కార్మికులను బెదిరిస్తున్నారు. పద్ధతి మార్చుకోవాలని, జిల్లా కమిటి హెచ్చరిస్తుంది. మండల ఎంపిడివో, పిఆర్‌టియులు అధికారుల వేధింపులు, బెదిరింపులకు భయపడమని కార్మికులు ఈ అధికారులకు హెచ్చరిస్తున్న సమ్మె వర్తక పరిష్కారం అయ్యే వరకు విరమించేది లేదన్నారు. ఈనెల 10వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గోవిందు, మండలాలు, ఉపాధ్యక్షులు మహేష్, ప్రశాంత్, నర్సయ్య, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఎన్నికల్లో యువతదే కీలకపాత్ర

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది లక్ష్మీపూర్ యువకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

దేశంలో అత్యంత అవినీతిమయమైనా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంటూ చర్యలు తీసుకోకపోవడం బిజెపి బిఆర్ఎస్ మైత్రికి నిదర్శనం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.సిఎం కెసిఆర్ అవినీతికి ఆధారాలు ఉన్నాయి అంటున్న ప్రదానీమోడీ చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్య ఏంటని ప్రశ్నించారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువకులు,విద్యార్థులు నిరుద్యోగుల ఉద్యమాల ఫలితంతో ఏర్పడిన తెలంగాణ అవినీతిమయం అయిందని,రాష్ట్ర ఏర్పాటు నాటికి 60 వేల కోట్లు అప్పు ఉండగా నేడు 5 లక్షలకుపైగా అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారన్నారు. పుట్టబోయే ప్రతి బిడ్డపై రూ.1.25 లక్షలు భారం వేశారని,రాష్ట్ర ఏర్పాటు నాటికి ఉన్నటువంటి ఖాళీలు కూడా భర్తీ చేయకపోవడం దురదృష్ట కరమన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వ్యవస్థను రూపుమాపుతామని చెప్పి,తొమ్మిదేండ్లు గడుస్తున్న ఇంకా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వ్యవస్థ కొనసాగిస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణలో దళితులు, అల్ప సంఖ్యాక వర్గాలు ,బలహీన వర్గాలు విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కెసిఆర్‌పై చర్యలు తీసుకోకపోవడం బిజెపి బిఆర్ఎస్ మైత్రి బందానికి నిదర్శనం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరినాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్,డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్సూర్,పట్టణ అధ్యక్షుడు నేహాల్,పిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ చాంద్‌పాషా,బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

### -పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామం అనుబంధ గ్రామమైన రాంచంద్రంపేటలో ఆదివారం బోనాల పండగ ఘనంగా జరిగింది. ఇట్టి బోనాల పండుగలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొనగా గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అసోసియేషన్ నూతన భవనానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలం ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్స్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి మండలంలోని గ్రామ శివారులో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ భవన నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలుపుతూ ప్రోసిడింగ్ కాపీని అందజేశారు. అలాగే భవన నిర్మాణ పనులు జరిగాక మరికొంత నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను డాక్టర్స్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు గాజంగి రాజమల్లయ్య, మండలాధ్యక్షుడు బండి శంకర్, ప్రధాన కార్యదర్శి జోగ నర్సయ్య, నాయకులు గూడూరు తిరుపతి, ఆకుల లింగారెడ్డి, కిషన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో పాల్గొన్న చిన్నారులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వెంకట్రావుపేట గ్రామ శివారులోని బోయవాడలో పెనుకుల ఆశోక్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన హరితహారంలో చిన్నారులు పాల్గొని మొక్కలను నాటి వాటి సంరక్షణకై నీరు అందించారు. ఈ మేరకు ఆశోక్ మాట్లాడుతూ చిన్నారులను సేవా మార్గంలో నడిపించేందుకు ప్రోత్సాహిస్తూ ప్రతి ఆదివారం స్వచ్ఛభారత్‌లో భాగంగా క్లీన్ వాడ క్లీన్ గ్రామం అనే పేరుతో హరితరం కార్యక్రమంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగుల ఆశ్విత్, నరేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 12న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### - వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

విద్యారంగ సమస్యలను పరిష్కరించడానికై ఈనెల 12న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎద్దేవచేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మన ఊరు మనబడి మన బస్తీ మనబడి పథకం వర్తింపచేయాలని, పాఠశాలల్లో వెంటనే స్కావెంజర్ పోస్టులను భర్తీచేసి పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్పోరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్.అరవింద్, ఎస్.వెంకటేష్, జె.రాహుల్, ఎస్.కైలాష్, నవీన్, దిగంబర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడంలో విఫలం అయినా బిఆర్ఎస్

### -బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్

మంచిర్యాల, ప్రభాతవార్త

గడపగడపకు బిజేపి కార్యక్రమంలో భాగంగా బిజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఈ రోజు చున్నంబట్టి వాడ 4వ వార్డు శ్రీ కృష్ణకాలనీలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ కనీస మౌలిక వసతులు కల్పించడంలో బిఆర్ఎస్ పరిష్కారం అవ్వాలి అంటే ఎమెమ్మెల్య మారాలి అన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లులు కట్టుకొని వేల రూపాయలు టాక్సీల రూపంలో చెల్లించినప్పటికి కూడా కనీసం డ్రైనేజీ, మంచినీళ్లు, రోడ్డులు సరిగ్గా లేకపోవడం వంటి వసతులు కల్పించడం లేదు.స్థానిక సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో బిజేపి కమలం గుర్తుకి ఓటు వేసి బిజేపిని గెలిపిస్తే ఖచ్చితంగా ఈ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు రాకేష్, తాజ్‌ఖాన్, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, అసెంబ్లి కన్వీనర్ మల్లికార్జున్, పుదారి రమేష్, ముదాం మల్లేష్, హరికృష్ణ, జాడి సత్యనారాయణ, రాకేష్ రెన్వా, రమేష్, అశోక్,చక్రి తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి మన బోనం ప్రతీక

### -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పాల్వాయి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌరస్తా నుంచి సర్ సిల్క్ మహంకాళి అమ్మవారి గుడి వరకు బోనాల పండుగ, జాతర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శోభాయాత్ర నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు బోనాల జాతర శోభాయాత్రలో పాల్గొని బోనాలు ఎత్తుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బోనాల జాతర ప్రతీక అని, ఆషాఢ మాసంలో ఈ పండుగ సందర్భంగా అమ్మవారి దయవల్ల మన ప్రాంతం ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారీ, నాయకులు ఈర్ల విశ్వేశ్వర్ రావు, ముత్తు అశోక్, వలదాసు రమేష్, చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల శ్రీనివాస్, నరేష్, దేశిని కుమార్ గౌడ్, తుమ్మ అనిల్, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రి ప్రవేశాలకు ఆహ్వానం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

ఇంటర్ సప్లిమెంటరి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ఈ నెల 14 వతేదీలోపు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మి నరసింహం తెలిపారు. దురఖాస్తూ సమయంలో విద్యార్థులకు ఏవైనా సాంకేతిక దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి మూడవ విడత ప్రవేశాలు జరుగుతున్నందున విద్యార్థులు వాలైనన్ని ఎక్కువ కళాశాలలకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో చేరాలనుకునే విద్యార్థుల సౌకర్యం నిమిత్తం ప్రత్యేకంగా ఆన్‌లైన్ సెంటర్‌ను కళాశాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 7013607011 ఫోన్ నెంబర్‌ని సంప్రదించగలరు.

## ఘనంగా పోచమ్మ తల్లికి బోనం

### -బోనం సమర్పించిన తిమ్మాపూర్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు

మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ శివారు నందు గల పోచమ్మ తల్లి గుడి వద్ద తిమ్మాపూర్ రియల్ ఏస్టేట్ వ్యాపారస్తులందరు ఘనంగా బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం ఆదివారం సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బోనాలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకొని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార సభ్యులు పాల్గొన్నారు.

# పీఆర్సీ కమిటీ వెంటనే నియమించాలి

**-బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలి**
**-సర్వీస్ పర్సన్‌లను నియమించాలి**
**-టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమానాథ్‌రెడ్డి**



**కోనరావుపేట, ప్రభాతవార్త**

పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో కమిటీ సమాశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత ఏడాది అంతా జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ చెల్లింపులు సరెండర్, మెడికల్ బిల్లులు, చెల్లింపులు మొత్తం ఆగిపోయి ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 18 ఏళ్లుగా విద్యారంగంలో పర్యవేక్షణ అధికారులు పోస్టులు భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వం వహిస్తుందన్నారు. ఖాళీలుగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా బదిలీలతో పాటు ప్రమోషన్‌ల ప్రక్రియను చేపట్టి, రాబోయే ఎన్నికల లోపు భర్తీచేయాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా చేపట్టిన నిర్మాణం పనులకు వెంటనే బిల్లులు చెల్లించి, పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్‌నలు నియమించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు హెల్త్ కార్డులను మంజూరు చేసి, నగదు రహిత వైద్యం అందించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నూగురి దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం పురుషోత్తం, సత్తురవీందర్, విక్కుర్తి అంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవదాస్, రవీందర్‌లు పాల్గొన్నారు.

# తల్లి రుణం తీర్చుకునే బాధ్యత తెలంగాణది



**వీర్నపల్లి, ప్రభాతవార్తః**

తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన తల్లి రుణం తీర్చుకునే బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు మహేందర్‌రెడ్డి అన్నారు. వీర్నపల్లి మండలం బంజేరు, మద్దిమల్ల, మద్దిమల్లతండాలో ఆదివారం ఊరూరా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. త్యాగాలు ప్రజలు చేస్తే సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు భోగాలు అనుభవిస్తున్నారన్నారు. మండలానికి మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు కాలేదన్నారు. మారుమూల ప్రాంతానికి కనీసం ఆసుపత్రి నిర్మించలేని నాయకలు ఓట్లు ఎలా అడుగుతారని హెద్దేవా చేశారు. కేటీఆర్‌కు కనీసం మండలంలోని గ్రామాలపై ఎలాంటి అవగాహన లేదన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దోస్తే స్థానిక నాయకులు ఏ వనరులు వదలకుండా దోచి దాచు కుంటున్నారని ఆరోపించారు. తర్వాత పార్టీ జండాను ఆవిష్కరించి వివిధ పార్టీకు చెందిన నాయకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్య క్షుడు శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు తిరుపతి, నాయకులు గౌస్, నర్సయ్య, కాంత య్య, చంద్రమౌళి, రాములు, లింబ్య, నందగిరి శ్రీనివాస్, మహేందర్, హరిలాల్ పాల్గొన్నారు.

## రామకృష్ణకాలనీ గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షులుగా ఆవుల ఓదెలుయాదవ్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మంలడలంలోని రామకృష్ణ కాలనీ గొర్రెల పెంపకం దారుల సహాకార సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. సంఘం అధ్యక్షులుగా ఆవుల ఓదెలు యాదవ్, ఉపాధ్యక్షులుగా దాడి ఓదెలు, ప్రధాన కార్యాదర్శిగా ఆవుల ఐలయ్య, డైరెక్టర్లుగా వేల్పుల ఓదెయ్య, వేల్పుల ఓదెలు, ఆవుల తిరుమల, ఆవుల స్వప్న ఎన్నికయ్యారు. ఎన్నికలను అధికారి ప్రతాప్ రావు నిర్వహంచారు. తన నియమాకానికి సహకరించిన సభ్యులకు అధ్యక్షుడు ఆవుల ఓదెలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, గొర్రెల కాపరుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యాక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పోచమ్మకు ప్రత్యేక పూజా కార్యాక్రమాలు నిర్వహంచారు. మండలంలోని మహాత్మనగర్ గ్రామంలో అది వారం ఆటోయూనియన్ ఆద్వర్యంలో పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా బిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి హజరై కొబ్బరి కాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురువాలని, పంటలు పండాలని, అందరిని చల్లగా చూడుతల్లిఅని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పోరండరల సహాకార సంఘం చైర్మన్ సింగరెడ్డి స్వామీరెడ్డి, కార్పోరేటర్ సల్ల శారధరవిందర్, సర్పంచ్ జక్కని శ్రీవాణి రవిందర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు జాప శ్రీనివాస్ రెడ్డి, కేడిఆర్ యువసేనా అధ్యక్షుడు వావిలాల విజయ్‌రెడ్డి, ఆటోయూని యన్ ఆద్యక్షులు గూడ తిరుపతి, కార్యాదర్శి ప్రకాష్, గౌరవ అద్యక్షులు గంగన్న, చంద్రయ్య, కమలాకర్, రవిందర్, సభ్యులు నవీన్, వినోద్, సరేష్ పాల్గోన్నారు.




## అభయ అంజనేయ సోసైటి అధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

పట్టణంలోని విద్యానగర్ అభయ అంజనేయ సోసైటి అధ్వర్యంలో అదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున్న బోనాలు నిర్వహించారు. అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పోతురాజు విన్యాసలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొల్లి రామ్మోన్, ప్రధాన కార్యదర్శి యెల్లరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, చింతకింది శ్యామ్, శ్రీనివాస్, రత్నాకర్, తిరుపతి రెడ్డి, దేవేందర్, ప్రసాద్, బోనాలు ఎత్తుకున్న మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

పట్టణంలోని సుభాష్ నగర్ ఐదో వార్డులో మైసమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. అదివారం వార్డలోని మైసమ్మ తల్లికి బోనాలు మహిళలు పెద్ద ఎత్తున నిర్వహించారు. పోతురాజు వినాస్యలతో, డప్పు చప్పులతో బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామల సుప్రియ, శ్రీనివాస్, లగిశెట్టి మహేష్, ప్రసాద్, పట్టాభి శ్రీను, సతీష్, వార్డు ప్రజలు పోల్గొన్నారు.

## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ భారి మోజారిటితో గెలిపించండి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పర్శహన్మండ్లు**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**




జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో చీఫ్ ప్రమోటర్ మయా తిరుపతి కార్యవర్గ సభ్యులను భారి మోజారిటితో గెలిపించాలని తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పర్శహన్మండ్లు సహకార సంఘల అధ్యక్షులకు పిలుపునిచ్చారు. అదివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించాన సమావేశంలో పర్శహన్మండ్లు మాట్లాడుతూ ఈ నెల 14 నిర్వహించే ఎన్నికల్లో 11 మంది డైరెక్టర్లు, చీఫ్ ప్రమోటర్ తిరుపతిని గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో కోడి అంతయ్య, రవీందర్, ప్రతాప్, మధు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ కొత్తపల్లిలో శుద్ధ జల కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలోని కొత్తపల్లి గ్రామంలో దళిత కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రంను ఆదివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుద్ధమైన మంచినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కాలనీలో ప్రజలందరూ కూడా తమ ఆరోగ్యమే ముఖ్యమని, ఏదున్నా లేకున్నా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఎంత డబ్బు ఉన్నా ఎంత ఆస్తులున్నా ఆరోగ్యం లేకపోతే అది వ్యర్థమేనని, అట్లాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచినీరు చాలా ముఖ్యం అని అన్నారు. ఈ కాలనీలో ప్రజలందరూ కూడా తమకు తామే ప్రతి ఇంటికి కొంత తమ శక్తి కొలది డబ్బు జమ చేసుకొని ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషమని అన్నారు. గ్రామంలో 45లక్షల సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. 37వ రైల్వే గేట్ మూసివేయడంతో ప్రజలకు ఇబ్బందులు ఉన్నాయని తెలపడంతో ఫుట్‌పాత్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా దళిత కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. పెద్దపల్లి నుంచి కొత్తపల్లి మీదుగా ఓదెల వరకు 36 కోట్లతో డబుల్‌రోడ్డు నిర్మాణంకు నిధులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్, సింగల్ విండడో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, పల్లె సదానందం, సర్పంచ్ సత్యం, ఎంపిటిసి సాయిక్రిష్ణ, మాజీ సర్పంచ్ శంకర్, పిఎసిఎస్ డైరెక్టర్ సమ్మయ్య, సతీష్, కలవేన కుమార్, సుందర్, కనకయ్య, సతీష్, పల్లె అంజయ్య, శివ కుమార్, పల్లె బాపు, రాజేందర్, రమేష్, దళిత సంఘాల నాయకులున్నారు.

# హుజురాబాద్ బరిలో దిగేందుకు ఆసక్తిని చూపుతున్న కనుకుల

- తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సంజీవరెడ్డి
- 2006లో కరీంనగర్ ఉప ఎన్నికలలో కేసీఆర్ గెలుపు కోసం కృషి
- కేసీఆర్ ఆదేశిస్తే బరిలో దిగేందుకు సిద్ధం



**ఇల్లందకుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ రాజకీయాలు ఎవ్వరు ఊహించని విధంగా పలు మలుపులు తిరుగుతోంది. ఎన్నికలకు దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీల్లో ఆశావహుల సంఖ్య పెరుగుతుంది. ప్రతి ఒక్కరు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అధిష్టాన ఆశీస్సుల కోసం తమ తమ ప్రయత్నాల్లో నిమగ్నం అయ్యారు. తమ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగి తమ సత్తా చాటుకోవడానికి పలువురు ఇప్పటి నుండే అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా సీనియర్ అడ్వకేట్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కనుకుల సంజీవ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగాలని ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం, కొత్తగా సంజీవ రెడ్డి పేరు తెరమీదకు రావడం హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కనుకుల సంజీవరెడ్డి :** హుజురాబాద్ నియోజకవర్గంలోని ఉమ్మడి జమ్మికుంట మండలం ప్రస్తుత ఇల్లందకుంట మండలంలో గల మల్లన్నపల్లి గ్రామానికి చెందిన కనుకుల మల్లారెడ్డి 1975 నుండి 1984 వరకు కమలాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పరిపాటి జనార్ధన్ రెడ్డి అనుచరుడిగా, 1985 నుండి 2004 దాకా ముద్దసాని దామోదర్ రెడ్డి అనుచరుడిగా మల్లారెడ్డి మెరుగైన పాత్ర పోషించారు. పేరుగాంచిన మల్లారెడ్డి తనయుడైన కనుకుల సంజీవ రెడ్డి వృత్తి రీత్యా న్యాయవాది. ఎంఎ, ఎల్ఎల్‌బి చదువుకున్న ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం జరిగిన సంవత్సరమే పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ నాయకుడు, ప్రస్తుత తెలంగాణ సిఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. 2006 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం టిఆర్ఎస్ అధ్యక్షులు అప్పటి కరీంనగర్ ఎంపి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాజీనామాతో వచ్చిన ఉప ఎన్నికల్లో కేసీఆర్ గెలుపు కోసం కృషి చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గోపిక్రిష్ణ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ న్యాయవాదుల సదస్సును నిర్వహించడమే కాకుండా కేసీఆర్ గెలుపు కోసం ప్రత్యక్షంగా ప్రచారాన్ని సైతం నిర్వహించారు. 2007 సంవత్సరంలో టిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన్నారు. 2009లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ప్రతి కార్యక్రమంలో ఆయన పాలుపంచుకున్నారు. కేసీఆర్ పిలుపులో భాగంగా ధర్నాలు, రాస్తారోకోలు, రిలే దీక్షలు, వంటావార్పు తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన రిలే దీక్షతో పాటు పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారు. కనుకుల సంజీవ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ న్యాయవాదిగా ఎంపికై సత్కరింపబడ్డారు.

**వృత్తిలో అంకితభావం.... పలువురికి ఆదర్శం..:** వృత్తి రీత్యా న్యాయవాది అయిన సంజీవ రెడ్డి తన వద్దకు వచ్చే నిరుపేద కక్షిదారులకు ఉచిత న్యాయ సేవలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 2000 సంవత్సరం నుండి 2001 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా, 2006 నుండి 2007 వరకు జనరల్ సెక్రటరీగా, 2017 – 2018 వరకు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా సంజీవ రెడ్డి కొనసాగారు. జిల్లా ఎస్‌సి, ఎస్‌టి కోర్టులో ఇంచార్జీ పిపిగా కొనసాగిన ఆయన 2018 సంవత్సరం నుండి కరీంనగర్ సెకండ్ అడిషనల్ సెషన్ కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా 2022 సంవత్సరం నుండి ఫోక్సో కోర్టులో ఇంచార్జీ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. 2016 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం సంజీవరెడ్డి కి ఉత్తమ న్యాయవాది అవార్డును ప్రకటించగా 2016లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 న అవార్డును అందుకున్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఆయన అందించిన సేవలను గుర్తించిన కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సంజీవ రెడ్డికి పలు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేయడంతో పాటు ఘనంగా సన్మానాలు సైతం నిర్వహించింది. కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌కు సుపరిచితుడైన సంజీవరెడ్డి ఉద్యమంలో తన వంతు సాయంగా ప్రతి ఒక్క న్యాయవాదితో మాట్లాడి మెప్పించి ఉద్యమం వైపు నడిపించిన వ్యక్తిగా మంచి పేరు తెచ్చుకున్నాడు. సిఎం కేసీఆర్ ఆదేశిస్తే హుజురాబాద్ బరిలో ఉంటానని ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ఇదే విషయమై సంజీవ రెడ్డిని సంప్రదించి వివరణ కోరగా ఆయన మీడియాతో పలు విషయాలను పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన సంవత్సరంలోనే పార్టీలో చేరి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. సిఎం కేసీఆర్ ఆదేశిస్తే హుజురాబాద్ నియోజకవర్గం నుండి బరిలో దిగడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు సంజీవ రెడ్డి స్పష్టం చేశారు. 2006 సంవత్సరంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అప్పటి టిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ గెలుపు కోసం కృషి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కొనసాగుతున్న తనకు అవకాశం ఇస్తే ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించి హుజురాబాద్ ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేమైనా తనకు సిఎం కేసీఆర్ నిర్ణయమే శిరోధార్యం అని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.



## బిజెపి జాతీయ అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన సోమారపు లావణ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిజెపి దక్షణాది రాష్ట్రాల అధ్యక్షులు, ఇన్‌ఛార్జిల సమావేశం హైదరాబాద్‌లోని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి జాతీయ బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా, అఖిల భారతీయ ఆర్గనైజేషన్ సెక్రటరీ బిఎల్.సంతోష్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, తమిళనాడు అధ్యక్షులు అన్నామలై, వివిధ రాష్ట్రాల అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఆహ్వానం పలకడానికి మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్యను నియమించారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు గీత మూర్తికి ధన్యవాదాలు తెలిపారు.



హుజురాబాద్‌లో ఆరు నూరైనా..

# బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డినే... సిఎం కేసీఆర్

మిరంతా ఆయన వెంట కష్టపడి పనిచేయండి ఎస్సి కార్పొరేషన్ చైర్మన్‌ను ఆదేశించిన సిఎం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో.. ఎవరి అంచనాలు.. ఎవరి లెక్కలు వారికి ఉంటాయి. ఎవరి సర్వేలు వారు చేయించుకుంటారు. రాజకీయాలలో ఒడుదుడుకులు వస్తుపోతుంటాయి. అంతమాత్రాన పుట పుటకు ఓ నిర్ణయం మారదని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డేనని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌ను మీరంత కష్టపడి పనిచేయాలని సిఎం కేసీఆర్ ఆదేశించినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్రంలో రేపు రాబోయేది, మూడోసారి ప్రభుత్వ పగ్గాలు చేపట్టేది భారత రాష్ట్ర సమితి పార్టీయేనని ఏ శక్తిదానిని అడ్డుకోలేదని అందులోను హుజురాబాద్ శాసనసభ స్థానంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఓడించే సత్తా, ప్రశ్నించే ధైర్యం ఒక్క పాడి కౌశిక్‌రెడ్డికే ఉన్నదని ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంత కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేయాలని ఏ స్థానంలోనైనా పోటీ చేయడానికి ఆశావాహులు ఎంతమందైనా ఆశించవచ్చని అంతమాత్రాన ఒక్కసారి నిర్ణయం తీసుకుని బలవంతుడని ఆ అభ్యర్థిని గుర్తించి ఆ నిర్ణయాన్ని ఎలా వెనుకకు తీసుకుంటామని సిఎం కేసీఆర్ హుజురాబాద్ ప్రాంత బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీ టికెట్లు ఆశించేవారు ఎన్నో కథనాలతో, ఎన్నో అద్భుత కల్పనలతో తమకే టికెట్ వస్తుందని ప్రచారం చేసుకుంటారని అంత మాత్రాన అధిష్టానం ఒక్కసారి నిర్ణయం తీసుకున్నాక వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని కౌశిక్‌రెడ్డి అధికార పార్టీ అభ్యర్థని తేల్చిచెప్పినట్లు తెలిసింది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మెదటగా గెలిచే స్థానం హుజురాబాద్ నియోజకవర్గం అన్న విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలని సిఎం కేసీఆర్ నేతలకు హితబోధచేసినట్లు తెలిసింది.

**హుజురాబాద్‌లో సైకో ఎవరు..?...** హుజురాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభూత కల్పనలు సృష్టిస్తూ ఎక్కడైన గోరంత తప్పు జరిగితే దాన్ని కొండంతగా చూపుతూ ఇదేంటని ప్రశ్నించేవారిని సైకోలని.. అక్కడ బిజెపి నేతలు ముద్ర వేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలంతా రాష్ట్రంలో క్రమశిక్షణ కలిగిన ప్రజాసేవకులేకాని, ఆస్తులను కాపాడుకోవడానికో.. అరెస్టులు కాకుండా తప్పించుకోవడానికో.. సైకాలుగా ఎవరు మారలేదని సైకోలుగా మారిన వారే ఎదుటివారిపై బురద చల్లుతున్నారని సిఎం హితబోధచేసినట్లు తెలిసింది. కళాకారుడైన సాయిచంద్ తన రచనల ద్వారా, తన ఆటపాటల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు మరువకుండా వారి కుటుంబానికి ప్రభుత్వం తిరిగి అండగా నిలిచిందన్న విషయాన్ని సాయిచంద్ దశదిన కర్మలో హుజురాబాద్ నేతలతో సిఎం వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

**నా వికనెస్ నా రాష్ట్ర ప్రజలకు తెలుసు... అవకాశవాదులకు ఎలా తెలుస్తుంది..?** తుమ్మితే ఊడిపోయే మూడు శాసనసభ స్థానాలలో ఉన్న వ్యక్తులు మాటిమాటికి ఢిల్లీ పెద్దల మెప్పు పొందడానికి కేసిఆర్ వీక్‌నెస్ నాకు తెలుసు.. కేసిఆర్ బలం నాకు తెలుసు.. కేసిఆర్ బలహీనతలు నాకు తెలుసు అని రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని నా బలం.. నా వీక్‌నెస్.. నా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసునని వారి కోసం నేను చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి నా ప్రభుత్వ ఫలాలు అందేవిధంగా తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పాలన ప్రజలకు తెలుసునని.. అవకాశవాదులకు నా పరిపాలన దక్షత ఎలా తెలుస్తుందని..? కేసిఆర్ హుజురాబాద్ నేతలతో ముచ్చటించినట్లు తెలిసింది.

**అభ్యర్థి మార్పు ఉండదుకాక ఉండదు..** రాజకీయాలలో చిన్న చితక మాటలు అప్పుడప్పుడు జారిపోతుంటాయని దానికి బేషరతుగా ప్రజలనే క్షమాపణలు అడిగితే తప్పు కుహన రాజకీయ అవకాశవాదులకు ప్రచారాలు చేసుకునే అవకాశం ఇవ్వద్దని ప్రజల పట్ల గౌరవంగా ప్రేమగా మసలుకోవాలని కేసిఆర్ సూచించినట్లు తెలిసింది. హుజురాబాద్‌లో అక్కడ ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసిఆర్ జోశ్యం చెప్పినట్లు తెలిసింది. తాము నిర్వహించిన సర్వేల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతున్నారని కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తాడని ఆయన వెన్నంటి నువ్వు నడవాలని మిగతా వారిని కలుపుకుని పోవాలని ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనును ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశించినట్లు తెలిసింది.

**నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలతో త్వరలో క్రియాశీలక సమావేశం..** హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సర్పంచులు, ఎంపిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులతో క్రియాశీలక సమావేశం కొద్దిరోజులలో నిర్వహించనున్నట్లు జిల్లా పార్టీ పెద్దలతో సమాచారం అందుకుంటారని అందరు కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేయండి అని సిఎం ఆదేశించినట్లు తెలిసింది. అలకలు.. పక్కచూపులు రాజకీయాలలో సర్వసాధారణమని నేతలంత కలిసి కట్టుగా ఉంటేనే అందరికి విజయం చేకూరుతుందని అందరికి అన్ని విధాల గ్రామాలలో వారి పేరు నిలిచేలా చేయుతనిస్తామని హామీఇచ్చినట్లు తెలుస్తుంది. పుకార్లను నమ్మి ఎలాంటి నిర్ణయాలకు రాకుడదని బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టబోతుందని మన రాష్ట్రానికి ఇది శుభసూచకమని కేసిఆర్ అన్నట్లు తెలిసింది. హుజురాబాద్‌లో బిఆర్ఎస్ నేతలు ఆదివారం సాయంత్రం మిక్కిలి సంతోషంగా కనిపించారు.

# గంగుల కమలాకర్ ఏ విధంగా సెక్సెస్‌ఫుల్ మంత్రి అవుతారు: పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పార్టీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందని కార్యక్రమానికి హాజరయ్యేందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడం జరిగింది. పోలీసులు పొన్నం ప్రభాకర్ తోపాటు పలువురు ముఖ్యనాయకులు హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రధాన వాగ్దానాలు అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ విషయమై ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది ఏళ్లు గడిచినా నియోజకవర్గంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణంలో జాప్యం జరుగుతున్న కారణంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమం చేపట్టి నిర్ణీత కాలంలో వాటిని అర్హులైన పేదలకు అందించాలనే ప్రయత్నంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించాలని పిలుపునివ్వడం జరిగింది తప్ప వాటిని డామేజ్ చేయాలని కానీ అందులో నివాసం ఉండాలనే ఉద్దేశం కాదు. మంత్రి గంగుల కమలాకర్‌కు ఫామ్ హౌస్‌లు, విదేశీ పర్యటనలు, పార్టీ కార్యాలయాల నిర్మాణంపై ఉన్న శ్రద్ధ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలపై ఎందుకు లేదని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు గడిచినా పేదలకు ఇవ్వలసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోయిన మీరు ఏ విధంగా సక్సెస్‌ఫుల్ మంత్రి అవుతారో జిల్లా ప్రజలకు చెప్పాలని ఎద్దేవా



చేశారు. మంత్రి గంగులకు చిత్తశుద్ధి ఉంటే కరీంనగర్ నియోజకవర్గంలో 15 వేల మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే తొమ్మిదేళ్లుగా మీరు కట్టింది 660 వాటిని ఇప్పటివరకు పేదలకు అందించలేదుని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చేపట్టగా పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేస్తే ఈ కార్యక్రమం ఆగదని, డిమాండ్ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించేత వరకు ఈ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి కొనసాగిస్తుందని హెచ్చరించారు.

# అవార్డులు ఎంతో స్ఫూర్తినిస్తాయి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అవార్డులు ఎంతో స్ఫూర్తినిచ్చి.. వారి వారి రంగాలలో మరింత ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహిస్తాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖనికి చెందిన ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు దాసరి స్వప్న మహేష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విభిన్న రంగాలలో విశిష్ట సేవలందించిన పలువురికి మెడల్స్, మెమోంటో, రికార్డు సర్టిఫికేట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు రంగాల్లో తమ ప్రతిభను చాటుకొని ప్రజల మన్ననలు పొందుతున్న వారిని గౌరవించడం, సత్కరించడం మన బాధ్యతని అన్నారు.






# నెంబర్ వన్ వాటర్ ట్యాంక్ పై దృష్టి సారించాలి

### - జిఎంను కోరిన ఆకుల వెంకన్న

**రామగిరి-ప్రభాతవార్త:** సెంటినరీ కాలని సింగరేణి కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్నటువంటి నెంబర్ వన్ వాటర్ ట్యాంక్ చుట్టూ ప్రహరి గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆర్‌జి3 జిఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ యొక్క వాటర్ ట్యాంక్ చుట్టూ ముళ్ళకంచెలు, చెత్తాచెదారం, మురుగు ఉండటం వలన విధులు నిర్వర్తించే విషయంలో వాల్ ఆపరేటర్స్ సెకండ్ షిఫ్ట్ లో వెళ్ళడం ఇబ్బందికరంగా ఉంటుందని అలాగే పాములు, తేళ్ళు ఉండే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ఈ ట్యాంక్ క్రింద అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని మందుబాబులకు అడ్డాగా మారుతుందన్నారు. కాబట్టి రేపు ఏదైనా జరగరానిది జరిగినప్పుడు అందరూ ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. కావున సింగరేణి యాజమాన్యం ఇట్టి విషయాన్ని పూర్తి స్థాయిలో పరిశీలన చేసి ఈ యొక్క వాటర్ ట్యాంక్ చుట్టూ ప్రహరి గోడ లేదా ఫెన్సింగ్ వేసి గేటు పెట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యేపై ఆరోపణలు

### - చౌకబారు ఆరోపణలు మానుకోకపోతే ఊరుకునేది లేదు

### - కాంగ్రెస్ పార్టీ నాయకులకు బిఆర్ఎస్ నేతల వార్నింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని ఆరోపణలు చేస్తున్నారని రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే చందర్ ఎన్నికైన నాలుగున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాన్ని జీర్ణించుకోలేక అనేక ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఏరియాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు తానిపర్తి గోపాల్ రావు, జెవి రాజులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గత 60 ఏళ్ల కాలంలో జరగని అభివృద్ధి.. ఎమ్మెల్యే చందర్ నేతృత్వంలో కేవలం నాలుగున్నర ఏళ్ల జరగడాన్ని కాంగ్రెస్ నాయకులు మక్కాన్‌సింగ్, మహాంకాళి స్వామి జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఎమ్మెల్యే చందర్‌పై ప్రజల్లో నానాటికి పెరుగుతున్న అభిమానాన్ని తట్టుకోలేక, ఓటమి భయంతోనే మక్కాన్‌సింగ్ దుష్ప్రచారం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజల చిరకాల వాంఛ అయిన మెడికల్ కాలేజీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కోర్టు భవన సదుపాయాంతోపాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేచందర్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు కావాల్సిన మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి, మెప్పించి నియోజక వర్గంలో ఏర్పాటు అయ్యేలా ఎమ్మెల్యే చందర్ కృషి చేశారని అన్నారు. స్థానిక యువత ఉపాధి కోసం తమవంతు బాధ్యతగా ఎమ్మెల్యే చందర్ అమెరికాకు వెళ్లి, అక్కడి ఐటి పారిశ్రామిక వేత్తలతో సమావేశమై సానుకూల స్పందనను



తీసుకు రావడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణంచుకోలేక పోతున్నారని వారు అన్నారు. మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు రిజర్వేషన్ తీసుకు వస్తే, ఇరవై తేలేదు.. ఆరవై తేలేదు అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని వారు వ్యంగ్యంగా అభివర్ణించారు. నియోజక వర్గంలో కళ్ల ముందే ఇంతగా అభివృద్ధి జరుగుతుంటే... ఏమీ జరగలేదు అనడం వారిలో దాగి ఉన్న కుట్రను బట్టబయలు చేస్తుందని అన్నారు. ప్రజలతోనే మమేకమై ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే చందర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రజాప్రతినిధులు చేయలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే చేయడంతో ప్రజల్లో రోజు రోజుకి ఆదరణ పెరుగుతూ కాంగ్రెస్ శ్రేణుల్లో ఓటమి భయం పట్టుకుందని అన్నారు. అభివృద్ధి అంటే వ్యక్తిగతంగా ఎదగడం కాదని, ప్రజా సంక్షేమం కోసం, నియోజక వర్గ అభివృద్ధి కోసం తాపత్రయ పడటమని, అందుకు నిదర్శనం ఎమ్మెల్యే చందర్ అని వారు అన్నారు. ఎమ్మెల్యే చందర్‌పై అనవసర ఆరోపణలు చేస్తే రాబోయే కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ వంగ శ్రీనివాస్, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, తోడేటి శంకర్ గౌడ్, అడ్డాల రామస్వామి, పర్లపల్లి రవి, మారుతి, జావిద్ పాషా, గుంపుల ఓదెలు యాదవ్, మండ రమేష్, అచ్చ వేణు, కలువల సంజీవ్, దాసరి ఎల్లయ్య, మల్లేష్, సమ్మారావు తదితరులున్నారు.

## కరీంనగర్ వార్త

# రేకుర్తిలో ఘనంగా భోనాలు సమర్పించిన గౌడ కుల సంఘం కుటుంబాలు

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని రేకుర్తిలో ఆశాడ మాసం సందర్భంగా గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్థుల అన్ని కుటుంబాలు కలిసి పోచమ్మ దేవతకు, ఎల్లమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణకుమార్ గౌడ్‌లు హాజరు అయ్యి దేవతలకు ప్రత్యేక పూజలు చేసి ఆ తల్లుల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో గౌడ కుటుంబాలు సుక సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ తల్లులను వేడుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బోనం సమర్పించినా మహిళలకు, అక్కడికి విచ్చేసిన అందరికీ అల్పాహారం, వాటర్ బాటిల్‌లను పంపిణీ చేశారు. గౌడ కులస్థులందరూ రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జక్కుల నాగరాణి మల్లేశం గౌడ్, గౌడ సంఘం నాయకులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, పొన్నం లక్ష్మీరాజం గౌడ్, గొడిషెల శ్రీనివాస్ గౌడ్, గుర్రం యాదగిరి, బండారి కనుకయ్య, వడ్లకొండ కనుకయ్య, గుర్రం సతీష్, జక్కుల అఖిలేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

### - గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్

### - కెకె నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్‌ల ఆదేశాలతో గోదావరిఖని టూటౌన్ పోలీసులు స్థానిక కెకెనగర్‌లో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. గోదావరిఖని టూటౌన్ సిఐలు సూరం వేణుగోపాల్, అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కెకెనగర్‌లోని ప్రతీ ఒక్క ఇంటిలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 55 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి, జరిమానా విధించారు. నెంబర్ ప్లేట్లు లేని 5 మోటార్ సైకిళ్లను సైతం సీజ్ చేశారు. ఈ సందర్భంగా టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రతా భావం కల్పించడం కోసం, ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్తులు గానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయంపై కూడా తెలుస్తుందనిఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇల్లు అద్దె కొరకు వస్తే వారి పూర్తి వివరాలు అడిగి, వారి వద్ద నుంచి ఆధార్ కార్డు తీసుకోవాలని, ఏమైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రైవింగ్‌లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదని, ఇన్సూరెన్స్ గడువు ముగియాక ముందే దానిని రినువల్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కుకాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణకై పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ఎవరైనా కొత్త వారు అనుమానాస్పందంగా తిరుగుతూ ఉంటే వెంటనే 100కు లేదా టూటౌన్ సిఐ 8712656520కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడుతామని అన్నారు. సిఇఐఆర్ పోర్టల్‌పై అవగాహన కల్పించారు. మహిళలు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే షీ టీం 6303923700 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐలు ఎం.చంద్రశేఖర్, ఫరీద్, కమాన్‌పూర్ ఎస్ఐ బేతి రాములు, కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, భార్గవ్, ఇమ్రోస్, జంపయ్య తదితరులున్నారు.



# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**




**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మానేరు తీరం వెంబడి ఇష్టరీతిన ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని వెంటనే అక్రమ రవాణాలను అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మికుంట లోని స్థానిక పాత రామకృష్ణ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మానేరు పరివాహక ప్రాంతం నుండి పర్యావరణ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా రోజుకు 2000 నుండి 3000 ట్రిప్పులు ఇసుక రవాణా జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన మైనింగ్, రెవెన్యూ పోలీస్ శాఖలు పూర్తిగా విఫలయ్యాయని అన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను ఖాతరు చేయకుండా పాలకవర్గ పార్టీ ప్రజా ప్రతినిధి, అధికారుల అండదండలతో కోట్లాది రూపాయల ప్రభుత్వ సహజ వనరు అయిన ఇసుకను అక్రమంగా దోచుకుంటున్నారని వారిపై వెంటనే ఇసుకను అక్రమంగా దోచుకుంటున్నారని వారిపై వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల్లోగా ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకోకపోతే సిపిఎం శ్రేణులు అడ్డుకుని అధికారులకు అప్పగిస్తామని హెచ్చరించారు. చౌకగా దొరికే ఇసుకను అధికార పార్టీ నాయకుడి చేతివాటంతో ఇసుక మరింత ప్రియమైందన్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక ధర 2500 నుండి 5వేల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. మానేరు పరివాహక ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నప్పటికి అధికారులు ఎంత మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని, పూర్తయిన రెండు గదుల ఇల్లు అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రైతు రుణమాఫి చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికి రుణాలు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్ఆర్ఎస్పి ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా పాలకవర్గ పార్టీలు ఒకరిపై ఒకరు పట్టించుకోకుండా పాలకవర్గ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రతినిత్యం పనిచేస్తున్నారని స్వపక్షంలో విపక్షంల టిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలతో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని ఎలాంటి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్, చెల్పూరి రాములు, దండిగారి సతీష్, జక్కుల రమేష్, చల్ల కుమార్, దాసరి మొగిళి, దగడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గురు వందనం కార్యక్రమంలో ఆరెపల్లి రాజయ్య కు ఘన సన్మానం




**ఓదెల, ప్రభాత వార్త:**
గురు వందనం కార్యక్రమంలో ఆరెపల్లి రాజయ్య కు ఘన సన్మానం నిర్వహించారు. గురు పూర్ణిమ సందర్భంగా ఓదెల మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య కు ఆదివారం పెద్దపల్లి మండల కేంద్రంలో వైశ్యభవన్ లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడిన గురు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి చే పెద్దపల్లి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ లక్ష్మినారాయణ చే శాలువ, మెమొంటో, ప్రశంసా పత్రం అందజేసి సన్మానం చేశారు.

## జెవిఎస్టివి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ నిశాంత్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
జాతీయ విద్యార్థి సమైక్య (జెవిఎస్టివి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన తుమ్మ నిశాంత్‌ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన తుమ్మ నిశాంత్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జాతీయ విద్యార్థి సమైక్య మార్గ దర్శకులు కొండ రాంమోహన్‌కు, సంఘం సభ్యులకు ఆయన ఈ సందర్భంమగా కృతజ్ఞతలు తెలిపారు.

## కొమ్ము సతీష్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
పెద్దపల్లి నియోజక వర్గంలోని జూలపల్లి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామంలో కొమ్ము రాజు ఇటీవల మరణించారు. వారి జ్ఞాపకార్థంగా తమ్ముడు కొమ్మ సతీష్ ఆధ్వర్యంలో కార్తీక్ ఆసుపత్రి కరీంనగర్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని మెడికల్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న కొమ్ము రాజు జ్ఞాపకార్థంగా ఒక మంచి ఆలోచనతో గ్రామంలోమెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని కొమ్ము సతీష్‌ను కొనియాడారు. భవిష్యత్‌లో ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వేణుగోపాల్ రావు, వైస్‌ఎంపిపి మొగురం రమేష్, ఎంపిటిసి తమ్మడవేని మల్లేశం, సర్పంచ్ రాధా శ్రీనివాస్, ఎంపిటిసి పల్లె స్వరూప ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లయ్య, వెంకట్రావ్, రేచవేని సతీష్ భూమయ్య, మల్లేష్, మాజీ సర్పంచ్ ఈశ్వర్, మాజీ ఎంపిటిసి ఎర్రోళ్ల రాములు, తిరుపతి, శ్రీనివాస్, మహేందర్, కుమార్, గ్రామస్తులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

## ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ మహిళను కాపాడిన బ్లూ కోర్టు సిబ్బంది




**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రానికి చెందిన ఓ వివాహిత తన కుటుంబంలో కలహాల వల్ల వరద కాలువలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా, సదరు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన మహిళలను సకాలంలో మల్యాల బ్లూకోర్ట్ సిబ్బంది స్పందించి రక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి..... మండల కేంద్రంకు చెందిన మల్యాల పద్మ తన కుటుంబంలో ఏర్పడ్డ కలహాలను భరించలేక ఆత్మహత్య చేసుకోవడానికి ఇంటి నుండి వెళ్ళి మల్యాల నుండి క్రాస్ రోడ్డు వెళ్ళే దారిలోని వరద కాలువలో దూకేందుకు ప్రయత్నించగా సమాచారం అందుకున్న మల్యాల బ్లూ కోర్ట్ పోలీసులు సత్యనారాయణ, సంపత్ లు ఆమె లోకేషన్ తెలుసుకుని వరద కాల్వ వద్దకు వెళ్ళి ఆమెను రక్షించి అక్కడి నుండి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ హెడ్ కానిస్టేబుల్ పాషా ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో కౌన్సిలింగ్ నిర్వహించారు. కాగా వివాహిత ను కాపాడిన బ్లూ కోర్టు సిబ్బందిని బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు ప్రశంసించారు.

## మడిపల్లి మస్జీద్ - ఇ - అలంగీర్ కమిటి ఎన్నిక

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మస్జీద్ ఇ అలంగీర్ కమిటిని ఆదివారం ముస్లీం కుల పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షులుగా మొహమ్మద్ సమ్దాన్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ రియాజ్, కోశాధికారిగా మొహమ్మద్ రహమాన్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మహమూద్, కార్యదర్శిగా మహమ్మద్ అహ్మద్ పాషాలను ఎన్నుకున్నారు. ఈ కమిటికి గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, మహమ్మద్ యాకుబ్ లు వ్యవహరిస్తారు. ఈ కమిటి ఒక సంవత్సరం పాటు చెల్లుబాటులో ఉంటుందని మడిపల్లి గ్రామ ముస్లీం మైనార్టీ కులస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మహమ్మద్ రహీముద్దీన్, మహమ్మద్ అంకూస్, మహమ్మద్ అజ్మీర్, మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ ఖాజామీయా, మహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ సాదిక్, ముస్లీం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ సభలో రెండుసార్లు మాట్లాడిన ఘనత ప్రధానికె దక్కింది

**ఆలేరు, జూలై 9, ప్రభాతవార్త:**

వరంగల్‌లో విజయ సంకల్ప దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన సందర్భంగా సభలో రెండుసార్లు మాట్లాడిన ఘనత ప్రదానికే దక్కుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య విమర్శించారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు సంఘీబావం తెలుపుతూ అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటవార్పు అయిన భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు పాలన చేస్తున్నాయని మండిపడ్డారు.సీఎం కేసీఆర్ ప్రధాని మోడీ డిల్లీలో దోస్తు గల్లీఓ కుస్తీ చేస్తున్నారని, కేసీఆర్ చేస్తున్నటువంటి స్కాంలను కేంద్ర ప్రబుత్వం వత్తాసు పలుకుతుందని, రానున్న రోజుల్లు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కాయం అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, రాజు, కౌన్సిలర్ చింతలపని సునీత, శ్రీనివాస్‌రెడ్డి, సింగల్



విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, లోకేష్, రమేష్, జహంగీర్, కుళ్ల నర్సింహులు, మల్లెల శ్రీకాంత్, జైన్, వల్లపు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి అండ: మహేందర్‌రెడ్డి

**ఆలేరు, జూలై 9, ప్రభాతవార్త:**

కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి అండ నా బలం నా బలగం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టేస్కేబ్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్ అద్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ విస్తృత స్థాయి సమావేశంకు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేష్, పట్టణ సెక్రటరీ కుండే సంపత్, బొట్ల పరమేశ్వర్, జింకల రామకృష్ణ, దాసి



సంతోష్, కోనాపురం నాగరాజు, భరత్, మదు, రవి, జూకంటి ఉప్పలయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చల్లమల ఫెక్సీ దహన ప్రయత్నఘటన అవాంఛనీయం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్

**మునుగోడు జూలై 09 ప్రభాతవార్త**

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి ఫ్లెక్సీ దహన ప్రయత్నం ఘటన అవాంచనీయమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహగౌడ్ అన్నారు. అదివారం మండలకేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది గుర్తుతెలియన వ్యక్తులు డబ్బులు ఇచ్చి దళిత బహుజనులను రెచ్చగొట్టే విధంగా నినాదాలు చేస్తూ చల్లమల కృష్ణారెడ్డి ఫెక్సీని తగలబెట్టడానికి ప్రయత్నించిన ఘటనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుండగులు ఎంతటివారైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ దుర్ఘటనను వెనుకుండి నడిపిస్తున్న కైలాష్ నేతను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. చల్లమల కృష్ణారెడ్డికి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసిఓర్వలేక దళిత బహుజనుల వ్యతిరేకి అంటూ విమర్శించడం పట్ల మీ స్వార్థబుద్ది బయటపడిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఎస్సీ, బిసి, సామాజిక వర్గాలకు



సంబంధించిన నాయకులకు మండల అధ్యక్ష పదవులను కట్టబెట్టిన ఘనత కృష్ణారెడ్డిదన్నారు. అసలైన దళిత బహుజనుల వ్యతిరేకి పున్న కైలాష్ నేతనే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎరసాని దినేష్, నాయకులు మచ్చపోతుల నరసింహ, బొమ్మగాని అనిల్, పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి మహేష్, పగిళ్ల శ్రీను, రడం వెంకన్న, బోయిపల్లి శ్రీను, జాల చందు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కరిగిపోతున్న కాలం.....చెదరని స్నేహం

**గరిడేపల్లి జూలై 9 ప్రభాతవార్త**

.పూర్వ విద్యార్థులు గడిపిన తీరు అందరని ఆకట్టుకుందిమండల కేంద్రమైన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్న ఆత్మీయసమ్మేళనం అలరించింది..1986 - 87,ఆరవతరగతి, 1990 -91 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు అందరు కలిసి వారంత చదివిన పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసుకున్నారు. ఏన్నో ఏళ్ల అనంతరం కలిసిన చిన్ననాటి మిత్రులు అంతా ఒకేచోటికి రావడంతో కొంతమంది కాస్త బావోద్వేగానికి గురయ్యారు... చిన్నప్పుడు సన్నిహితంగా మెలిగిన వారంతా ముచ్చట్లతో మునిగిపోయారు. ఆటలు ఆడారు...పాటలు పాడారు...క్లాస్‌రూంలో విషయాలను అందరు నెమరేసుకున్నారు. చదువుకున్న నాటి నుంచి నేడు ఉన్న పరిస్థితులపై ఒకరికి ఒకరు మనసువిప్పి తమ మనోభావాలను పంచుకున్నారు. చిన్న నాటి వ్యక్తిగత విషయాలతో పాటు నేడు కుటుంబాలుగా మారిన పరిస్థితులపై చర్చించుకున్నారు. అనంతరం చిన్ననాడు చుదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనం గా సత్కరించారు. ఉపాధ్యాయుల ఆశిస్సులను తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం



వరకు ఎంతో ఉల్లాసభరితంగా సాగిన ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య ముగిసింది. కార్యక్రమంలో పదవి విరమణ పొందిన అప్పటి ఉపాధ్యాయులు రాంమూర్తి, చంద్రారెడ్డితో పాటు ప్రస్తుత హెడ్మాస్టర్ సత్యనా రాయణరెడ్డి, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్పుతోనే దేశం అభివృద్ధి: బీర్ల ఐలయ్య

**ఆలేరు, జూలై 9, ప్రభాతవార్త:**



మార్పుతోనే దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట, సాయిగూడెం, మంతపురి శిల్పనాపురం వివిధ గ్రామాల్లో బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచి నీటి క్యాన్లను పంపినీ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ కుళ్ల నర్సింహులు అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఏ పదవి ఉన్నా లేకపోయని మీ క్షేమమే కర్తవ్యంగా ముందుకు సాగుతూ ఎవరు ఏ ఆపదలో ఉన్న ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆదుకోవడమే కర్తవ్యంగా బావిస్తున్నానని, కానీ నాపై కొందరు ఓర్వ లేకనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి శాసన సభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్దిరాజు, కుళ్ల సిద్దులు, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి

**చందంపేట,9జులై,ప్రభాతవార్త:**

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని బిజెపి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య డిమాండ్ చేశారు.ఆదివారం చందంపేట మండలంలోని గాగిళ్ళాపూరం గ్రామ పంచాయితీలో ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న నిరుపేద కుటుంబాలకు పార్టీలకు అతీతంగా పక్షపాతం లేకుండా న్యాయంగా లబ్దిదారులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ,లేని పక్షంలో గృహప్రవేశం చేయిస్తానని బిజెపి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.నిరుపేదలైన వారు వర్షాకాలంలో ఇండ్లులేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9ఏళ్లు పూర్తి అయినా గాగిళ్లాపూర్‌లో ఈ రోజు వరకు డబుల్ బెడ్‌రూంలవద్ద విద్యుత్ ,రోడ్డు, మంచినీటి వసతి, డ్రైనేజి తదితర పనులు పూర్తి కాలేదని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వం,కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ ధోరణి వీడాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికలలోప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వెంకటయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా మహా సౌర యాగం

**జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త**



మండల పరిదిలోని తి మ్మాపురం గ్రామం అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూ ర్యనారాయణ దేవాలయంలో ఆది వారం మహాసౌర యాగం ఘన ంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యే కంగా అలంకరించి అభిషే కాలు చేశారు. అనంతరం య జ్ఞశాలలో మహాసౌర యాగం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏఇకి వినతి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి సబ్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఏఇ భూమయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు మాట్లాడుతూ ఈ నెల 8న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఎఇకి ఫోన్ చేయండని ఫోన్ కట్‌చేశారని అన్నారు. జెఎల్‌ఎం దామోదర్‌కు ఫోన్ చేయగా నాకు పని ఉందని నేను రాలేనని ఏఇకి ఫోన్ చేయండని నిర్లక్ష్యంగా సమాదానం ఇచ్చినట్లు వారు తెలిపారు. రైతులకు విద్యుత్‌ను పునరుద్ధరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని తమకు వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలని ఏఇ భూమయ్యను



వారు కోరారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ సమస్యను తక్షణమే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాళ్ల మోహన్ రెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, హన్మంతరెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

## చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



రామడుగు ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో ఆదివారం పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి (35) మృతదేహం లభ్యమైనట్లు స్థానిక ఎస్సై కె. అంజయ్య తెలిపారు. మృతుడికి సంబందించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులను సంప్రదించాలని కోరారు. శవపంచనామ అనంతరం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సంఘ భవన నిర్మాణ అదనపు నిధుల కేటాయింపు



గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామంలో కుర్మ సంఘ భవనానికి మిగులు పనికి అదనంగా 4 లక్షల రూపాయల ప్రొసిడింగ్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అందజేసినట్లు వెంకటయ్యపల్లి సర్పంచ్ సిరమల్ల మేఘరాజ్ తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టీషర్ట్‌ల పంపిణి

గంగాధర ప్రభాతవార్త:

కరీంనగర్ జ్యోతినగర్‌లో జరిగే పొచమ్మ బోనాలకు మా ఊరి సినిమా యూట్యూబ్ చానల్ అదినేత చెలిమల్ల కిరణ్ డప్పు కళాకారులకు టీషర్ట్‌లను సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్ చేతులమీదుగా అదివారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాకారులు ప్రోత్సహించడంలో తన వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు



చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని రామ్‌నగర్‌లోని పద్మశాలి కులస్తులందరూ పొచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాలను రామ్‌నగర్‌లోని ప్రతి పద్మశాలి ఇంటి నుండి ఒక్కొక్క బోనం బయలుదేరి చొప్పదండి పురవీదుల గుండా శోభయాత్రగా పొచమ్మ దేవాలయం వద్దకు వెళ్లి పొచమ్మ తల్లికి భక్తి శ్రద్దలతో బొనాన్ని, నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ, భక్తులు చాలా భక్తి శ్రద్దలతో డప్పులతో చిన్న పిల్లలందరూ డాన్సులు చేస్తూ ఆనందోత్సవాలతో ఊరేగింపుతో బయలుదేరి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పద్మశాలి కుల సంఘ అద్యక్షులు దండేరాజయ్య, మెరుగు లక్ష్మణ్, రుద్ర సుధాకర్, సామల కృష్ణహరి, రాంనగర్ భక్త హనుమాన్ మండలి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు ఇలా.. ప్రయాణం ఎలా...

### - అధ్వాన్నంగా రాంరావుపల్లి -ఎన్గల్ రహదారులు



చందుర్తి, ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు రహదారులు అధ్వాన్నంగా మారడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం నుండి రామారావుపల్లె గ్రామానికి వెళ్లే రహారి అధ్వాన్నంగా మారడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కిష్టంపేట గ్రామం నుండి రామారావుపల్లె వరకు కిలోమీటర రహదారి వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో ఈ రహదారి గుండా ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందిగా మారింది. అలాగే ఎన్గల్ గ్రామంలో బైపాస్ రహదారి వర్షానికి పూర్తిగా దెబ్బతినడంతో గుంతలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా కిష్టంపేట-రామారావుపల్లె, ఎన్గల్ రహదారి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 4 లక్షల రూపాయల ప్రోసిడింగ్‌ను ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అందజేశారు. ఈ సందర్బంగా సాంబయ్యపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు గ్రామ ప్రజల పక్షాన గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగంపల్లి అశోక్, బిఆర్‌ఎస్ గ్రామ అద్యక్షులు మాచర్ల రవీందర్, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉదారం వేణు, గ్రామ నాయకులు సందవేని సతీష్, కొత్తపల్లి కరుణాకర్, కవిత, నిర్మల, లక్ష్మి, లావణ్య, లచ్చవ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో సంఘం అద్యక్షునిగా చీకట్ల శంకర్



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి భారత్ మినిడోర్ అప్పె ఆటో యూనియన్ గౌరవ అద్యక్షులుగా చొక్కల లక్ష్మణ్ ఆద్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అద్యక్షులుగా చీకట్ల శంకర్, ఉపాధ్యాక్షులుగా చొక్కల్ల రమేష్, కోశాధికారిగా రేగుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా ముంజాల సాగర్, ముఖ్య సలహాదారులుగా పాలూరి ప్రసాద్, యామ తిరుపతి, మల్యాల సత్తయ్య, రేగుల రమేష్, ఎగోల్లపు రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా చిల్ల మల్లేశం, చంచు భూమయ్య, తోడేటి శ్రీనివాస్, తడగొండ వెంకటేషం, లంక రవి లను ఎన్నుకున్నారు.


## పలు ఆసుపత్రులను సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు స్థానిక కరీంనగర్, పెద్దపల్లిలోని ఆసుపత్రుల్లో అడ్మిట్ కాగా, ఆదివారం బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ నిర్వహకులు నల్ల మనోహర్ రెడ్డి వారిని పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్‌తో మాట్లాడి, అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని, అనునిత్యం పలు ఆసుపత్రులను సందర్శించి, యాజమాన్యంకు వారి ఆర్థిక స్థితిగతులను వివరిస్తూ పేషంట్స్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో పేషంట్ బంధువులు నల్ల మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 50 మంది యువకుల చేరిక

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామం నుండి సుమారు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, ఇప్పుడున్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతల ప్రభుత్వం కాదని దుయ్యబట్టారు. తెలంగాణ 2023లో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉందన్నారు. టిఆర్ఎస్ పార్టీ వల్ల ప్రతిఒక్కరూ మోసపోయారని అందరూ కాంగ్రెస్ పార్టీవైపు ఆకర్షితులు అవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువతకు నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి, ఆసరా ఫించన్ 4 వేలు ఇస్తామన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలీండర్ ధర, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని మేనిపెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య, నాయకులు రగుడు పర్శరాం, రాజకుమార్, వంగ పర్శరాం, ఇటిక్యాల లింగయ్య, వసపట్ల ప్రభాకర్‌రెడ్డి, కత్తి కనకయ్య, బోనాల రమేష్, అంబాల చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్ల శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు ఉన్నారు.



## బోర్‌వెల్‌కు భూమిపూజ చేసిన జడ్పిటిసి మంజుల



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో జడ్పీటీసీ నిధులు లక్ష రూపాయలతో బోరు మంజూరు చేసి, బోరు వేసే కార్యక్రమానికి జడ్పిటిసి పూర్మాని మంజుల భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు బోరు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం బోరును మంజూరు చేసిన జడ్పిటిసికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్ల మధు, వేణుగోపాలరావు, ఎంపిటిసి వెంకట్‌రావు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, సింగిల్విండో డైరెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రామలింగారెడ్డి పూసపల్లి సరస్వతి, మాట్ల శంకర్, బొల్లం శ్రీనివాస్‌గౌడ్, బొల్లం సతీష్‌గౌడ్, తిరుపతి యాదవ్, పూర్ణ, రషీద్, ఆఫ్రోజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చందుర్తి, ప్రభాతవార్త :**
వేములవాడ గ్రామీణ మండలం మల్లారం 132 కేవీ, 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల 33కేవీ మర్రిగడ్డ, రుద్రంగిలైన్‌లో మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా చందుర్తి, రుద్రంగి సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ రాకేష్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## ఘనంగా మైసమ్మ తల్లికి బోనాలు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
సిరిసిల్ల పట్టణంలో సుభాష్‌నగర్ ఐదో వార్డులో మైసమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. వార్డులోని కుటుంబ సభ్యులందరూ కలిసి అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో సామల సుప్రియ శ్రీనివాస్, లలిశెట్టి ప్రకాష్, చిప్ప పోశెట్టి, ఎర్రగుంట మహేష్, చిప్ప ప్రసాద్, సాగర్, పట్టాభి శ్రీను, సతీష్, బెజగం బ్రదర్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన జడ్పిటిసి మంజుల



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో రెడ్డి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను జడ్పిటిసి పూర్మాని మంజుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ నిధులు 5 లక్షల రూపాయలు, జడ్పి నిధులు రెండు లక్షల రూపాయలతో నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మంత్రి కేటిఆర్ సహకారంతో మంత్రి కేటిఆర్ ప్రత్యేక నిధులు జడ్పి నిధులతో గ్రామంలో సుమారు 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మంత్రి కేటిఆర్, జడ్పిటిసి మంజుల రామలింగారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్ల మధు, వేణుగోపాలరావు, ఎంపిటిసి వెంకట్‌రావు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, సింగిల్విండో డైరెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పూసపల్లి సరస్వతి, మాట్ల శంకర్, సతీష్‌గౌడ్, తిరుపతి యాదవ్, పూర్ణ, రషీద్, ఆఫ్రోజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గల్లీ మైసమ్మ బోనాల జాతరలో పాల్గొన్న ఏనుగు మనోహర్‌రెడ్డి



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్ గల్లీ మైసమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ నరాల శేఖర్, ఉడుతల రాము, చింతలతాడెం నవీన్, రాము, శివ, రాజు, ప్రణయ్, విజయ్, శ్రీధర్, మహేష్ తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మి దిష్టికుంభంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణ ఆర్యవైశ్య కుల బాంధవులు నిర్వహిస్తున్న మహాలక్ష్మి దిష్టి కుంభం కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కనికరపు రాకేశ్, వస్తాదు కృష్ణగౌడ్, పట్టణ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

## ఘనంగా పోచమ్మ బోనాలు

### - వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లిలోని ఇంద్రనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా తీశారు. ఈ బోనాల పండుగ మహోత్సవంలో మాజీ జడ్పీటీసీ, ప్రస్తుత ఎంపిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతిలు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తమ పిల్లా పాపలను చల్లగా చూడాలని, వర్షాలు సకాలంలో కురవాలని, పాడి పశువులు బాగుండాలని పోచమ్మ తల్లికి మహిళలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోడి అంతయ్య, ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, పద్మశాలి సంఘం అధ్యక్షులు శంకర్, బాలకిషన్, శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా భూమిపూజ కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, సంగ స్వామి యాదవ్, గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొంపెల్లి శ్రీకాంత్, బట్టు హరీష్, చింతలపురి దిలీప్, హరీష , గంగరాజు, లింగంపల్లి వినయ్, గొర్రె నేతాజీ, సుమ మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వెంగల దినేష్, కొమ్ము రాధకృష్ణ, మహేందర్‌రెడ్డి, వినయ్, అంజి, శ్రీనివాస్, దిలీప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ ఆస్కార్ ఎస్ఐకి సన్మానం



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ అబ్కారీ ఎస్ఐ శ్రీనివాస్ సిద్దిపేట సీఐగా ప్రమోషన్ మీద వెళ్తున్న సందర్భంగా వేములవాడ గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చిరంజీవి, ఎల్లాగౌడ్, నాగుల మహేష్, దూలం భూమేష్, వస్తాది కృష్ణ, గడ్డమీది రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ యాత్ర లో భక్తులకు వైద్య సేవలు అందిస్తున్న

## నాగెపల్లి వాసి డాక్టర్ ముప్పిడి అనిల్ కుమార్

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ముప్పిడి అనిల్ కుమార్ అమర్నాథ్ యాత్ర లో భక్తులకు వైద్యసేవలు అందిస్తున్నారు. అవర్నాథ్ యాత్ర ప్రారంభం అయిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అనస్తీషియగా వైద్య సేవలు అందిస్తున్న ముప్పిడి అనిల్ కుమార్ ను అమర్నాథ్ యాత్ర లో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు నిర్ణయించగా శీశ్నాగ్ బేస్ క్యాంప్ ఆద్వర్యంలో ప్రస్తుతం భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. సుమారుగా 13వేల ఫీట్ల ఎత్తులో అమర్నాథ్ యాత్ర సాగడంతో భక్తులు అస్వస్థకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటారు. కాబట్టి వారి కోసం వైద్యులు అత్యవసర చికిత్స అందించేందుకు రేయి పగలు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో రామగిరి మండలం నాగెపల్లి వాసి డాక్టర్ ముప్పిడి అనిల్ కుమార్ అమర్నాథ్ యాత్ర లో భక్తులకు వైద్య సేవలు అందించడం పట్ల గ్రామ సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



# సింగరేణి కార్మికులపై వేధింపులు మానుకోవాలి

## ఏళ్ళ తరబడి ఉన్న అధికారులను బదిలీ చేయాలి

రామగిరి-ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, రక్షణపై శ్రద్ద పెట్టడం మానేసి కార్మికులను వేదింపులకు గురిచేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బూరుగు రాజు గౌడ్ ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడతూ సింగరేణి యాజమాన్యం కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కార్మికులకు యజమాన్యం క్వార్టర్స్ కేటాయిస్తే మరల క్వార్టర్స్ పై నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కార్మికులకు క్వార్టర్స్ కేటాయించినపుడే వారి జీతం నుండి రెంట్ కట్ చేస్తూ మరల వారికి నోటీస్ రావడం యాజమాన్యం కక్ష్యపూరిత చర్యగా అభివర్ణించారు. కార్మికులు అందరికి క్వార్టర్స్ ఇవ్వకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రెంటుకు ఉంటున్న కార్మికులపై వేదింపులు గురి చేయడం సబబు కాదన్నారు. ఆర్జీ3 ఏరియా పరిధిలో కొంతమంది అధికారులు ఇక్కడే పర్మనెంటుగా ఉండి పలు ఆరోపణలకు పాల్పడుతున్నారని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. సంస్థలో అందరికి బదిలీలు జరుగుతున్నా సదరు అధికారులు బదిలీ కాకుండా ఇక్కడే పర్మనెంటుగా ఉండడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంస్థ తగు విచారణ జరిపించి కార్మికులను వేదిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని నర్సింహునిపేట, బతికపల్లి గ్రామంలో ఆదివారం గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునాచ్చారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి సింగల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, పాల్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి, నాయకులు తోట మోహన్ రెడ్డి, ఇరుగరాల ఆనందం, ఉమ్మెంతుల భాస్కర్ రెడ్డి, తిర్మని నర్సింహా రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షకీల్, కాశెట్టి వీరేశం, మడిగల తిరుపతి, పొనగంటి రాజయ్య, మడిగల మనోహర్, కమటం రాజమల్లు, క్యాస మల్లారెడ్డి, కరబూజ రవి, తాటిపర్తి రవీందర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

ఓదెల, ప్రభాత వార్త:

సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ దేశంలో, ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, కేసీఆర్ కిట్, షాదీ ముబాకర్, కళ్యాణ లక్ష్మి లాంటి ఎన్నో పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రతి గడపకు తెలియజేయాలని అన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని, పెద్దపల్లిలో ఎగిరేది గులాబీ జెండా యేనని, రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్, బిజెపిలను ప్రజలను నమ్మె పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గంలో గత 40 ఏళ్ళలో జరగని అభివృద్ధి 9 ఏళ్ళలో చేసి చూపామన్నారు. గులాబీ జెండా అందరికి అండగా ఉంటుందని, కార్యకర్తలను గుండెలో పెట్టుకుని చూసుకుంటామన్నారు. బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కున్నారపు రేణుకా దేవి, మండల పార్టీ అధ్యక్షులు ఏఎంసి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపటిసిలు, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# ప్రగతి స్కూల్ హెల్పింగ్ హ్యాండ్స్ 2005 బ్యాచ్ చేయూత

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్లలో ఇటీవలె జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీ కొని మరణించిన లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సతీష్, కారుపాకల సిద్దార్థ కుటుంబాన్ని ప్రగతి స్కూల్ హెల్పింగ్ హ్యాండ్స్ 2005 బ్యాచ్ ఆదివారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తండ్రి కొడుకుల జ్ఞాపకార్థం ఫోటో ఫ్రేమ్స్ తో పాటు నాలుగువేల రపాయలు ఆర్థిక సహాయం అందించారు. సమాజ సేవ చేయడం కోసం మానవతా దృక్పథంతో ఆలోచించి ముందుకు వచ్చి వారి కుటుంబానికి అండగా నిలిచిన ప్రగతి స్కూల్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను గ్రామస్తులు అబినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ హెల్పింగ్ హ్యాండ్స్ 2005 సభ్యులు కొత్త నరేష్, వేగోళపు కాంత్, కుడికాలు రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ బోనాలలో డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామంలో ఆదివారం జరిగిన పెద్దమ్మ బోనాలకు జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు విజయభాస్కర్, తడగొండ రాజు, సుంకరి రవి, పటేల్ సత్యనారయణ రెడ్డి, తడగొండ తిరుపతి, జితేంధర్ గౌడ్, మల్లేశం, తౌటు గంగాధర్, లక్ష్మీనారయణ, రమేష్ గౌడ్, వెంకటేష్, మ్యాకల మల్లయ్య, బొమ్మగాని రాజయ్య, నిచ్చిత్, గంగ ప్రసాద్, భాస్కర్, సాగర్, వంశీ, గణేష్ తదితరులు ఉన్నారు.

# వీణవంక మండల ఎస్ఐ గా ఆసిఫ్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల ఎస్ఐగా ఆసిఫ్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల విడుదలైన బదిలీల్లో భాగంగా వీణవంకలో పనిచేసిన ఎస్ఐ శేఖర్ రెడ్డిని కరీంనగర్ కు బదిలి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం హుజురాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న ఆసిఫ్ ను వీణవంకు బదిలీ చేశారు.

# గంబీరావుపేటలో బీసీ హస్టల్ ఏర్పాటు చేయాలి

## ఏబీవీపీ హస్టల్స్ కన్వీనర్ రంజిత్‌కుమార్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*
గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించిన కేజీ టు పీజీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీసీ హస్టల్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం బీసీ హస్టల్ ఏర్పాటు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర హస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీ టు పీజీ పాఠశాల కొత్తగా నిర్మించడంతో ఎంతో మంది విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ అడ్మీషన్లు తీసుకుని హస్టల్ వసతి లేకపోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అడ్మీషన్లు తీసుకుని తీరా హస్టల్ వసతి లేకపోవడంలో విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. మండల కేంద్రంలో కేవలం ఎస్సీ హస్టల్ మాత్రమే ఉండి అడ్మీషన్లు దొరకడంలేదన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు హస్టల్ సౌకర్యం కల్పించారు కాని, 6వ తరగతి విద్యార్థులకు హస్టల్ సౌకర్యం లేదన్నారు. తక్షణం అధికారులు బీసీ హస్టల్ ఏర్పాటు చేయడంలో పాటు, గర్ల్స్ హస్టల్ పరిమితి పెంచి అందుబాటులోకి తీసుకరావాలన్నారు. ఎస్సీ హస్టల్లో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం సమస్యలు పరిష్కరించని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడించి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. తక్షణం సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు తిరుపతి, రాజు, కార్తీక్, నవీన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కంకణాల శ్రీనివాస్ కుటుంబానికి ఆదివారం రుద్ర పౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడు నిత్యవసర సరుకులు అందచేశారు. శ్రీనివాస్ హెల్పర్ గ్రామంలో చాలా రోజులు సేవలు అందించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన మల్లారపు బాబు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానికి ఆర్థికసహాయంగా 5వేల నగదును వారికి అందించారు. ఆర్థిక సహాయం అందచేసిన రుద్ర పౌండేషన్‌కు బాధిత కుటుంబాలు ఈ సందర్భంగా కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు చంద్రభూపాల్, విజయ్, భరత్, కిరణ్, మహీపాల్‌రెడ్డి, సురేష్, సంజీవరెడ్డి, రవిరెడ్డిలు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి బోనమెత్తిన చిన్నారి సుంక సహస్ర

*ఎలిగేడు, ప్రభాత వార్త:*



ఆషాడ మాసం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్, టిడబ్ల్యూజెఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ కూతురు చిన్నారి సుంక సహస్ర ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆదివారం నర్సాపూర్ గ్రామ పోచమ్మ తల్లి బోనం ఎత్తి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించుకుంది. ఈ సందర్భంగా సుంక సహస్ర గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నారు అని, ఊరు వాడలను సల్లంగ సూడు తల్లి అని ఊరంతా చల్లగా పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి కోరుకుంది. ఈ కార్యక్రమంలో సత్యమ్మ, వాసవి, సాయి, సత్యక్, శ్యామ్, రమ్య, రుత్విక్, సాయి, అన్విత్, సాయి లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

*జమ్మికుంట, ప్రభాత వార్త:*
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన బావు ప్రశాంత్ (25) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతిని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మృతుడు చిన్నతనం నుండి మూర్ఛ వ్యాధితో బాధపడుతూ హస్పటల్ లో చూపించుకుని ఎన్ని మందులు వాడిన నయం కాకపోగా జీవితం పై విరక్తితో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో వెంటిలేటర్ కు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు మృతుని తండ్రి బావు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ పి. చంద్ర రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూర్ గ్రామ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలలో భాగంగా శ్రీనివాస్‌నగర్ గుట్టవద్దకు ఆదివారం తరలివెళ్లారు. మానకొండూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా ఆషాడమాసంలో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వనభోజనాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. మున్నూరుకాపు కుటుంబ సభ్యులు అందరు ఒకేచోట కలుసుకొని సహ పంక్తి భోజనం చేశారు. చిన్నపిల్లలు ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కుమారస్వామి, దొగ్గలి శ్రీనివాస్, ర్యాకం భాస్కర్, గుర్రాల శ్రీకాంత్, గడ్డం రవిందర్,, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఘనంగా మహంకాళమ్మ బొనాలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో మహంకాళమ్మ బొనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. మహంకాళి బొనాల ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో బొనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బొనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున ప్రజలు బొనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. బొనాల ఊరేగింపులో గ్రామ సర్పంచ్ అక్కపల్లి స్వరూప, ఎంపీపీ వంగ కరుణలతో పాటు పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పరదలను అందించిన బొద్దుల

*ఎలిగేడు, ప్రభాత వార్త:*
జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామానికి చెందిన కంది లచ్చుమ్మ, కన్నం స్వామి లా ఇల్లు భారీ వర్షాలకు పైకప్పులు దెబ్బతిని ఇల్లు కురిసి ఇబ్బంది పడుతున్నారని తన అనుచరుల ద్వారా తెలుసుకున్న కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, టిఆర్ఎస్ జూలపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి సతీష్ ద్వారా టార్పాలిన్ కవర్లను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, గౌరవ అధ్యక్షుడు బొల్లంతయ్య, జెట్టి రాజయ్య, కంది శ్రీధర్, సాగర్, మల్లేశం, కంది బుచ్చయ్యలు పాల్గొన్నారు.

మంథని వార్త

## గిడ్డంగుల కార్పోరేషన్ చేర్మన్‌కు నివాళులు అర్పించిన చల్లా

*మంథని - ప్రభాతవార్త*



ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ సాయిచంద్ కుటుంబసభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో ఛైర్మన్ చల్లా నారాయణరెడ్డి ఆదివారం పరామార్శించారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాయిచంద్ లేని లోటు బిఆర్ఎస్ పార్టీలో ఉంటుందని ఉద్యమయంలో ఆయన సేవలు ప్రతి ఒక్కరు గుర్తు ఉంచుకుంటారని ఆయన అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆదుకున్న ఖానాపూర్ యువత


*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామంలో మల్టిపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న ఆరెల్లి రిషికుమార్ తండ్రి రాజయ్య ఇటీవల మృతిచెందగా ఆదివారం గ్రామానికి చెందిన యాదవ సంఘం యువకులు రిషి కుటుంబానికి క్వింటల్ బియ్యంతో పాటు నెలరోజులకు సరిపడు కిరాణ సామాగ్రిని అందించారు. సహకారం అందించిన యాదవసంఘం యువకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం సభ్యులు పెగడ రాజు, బాస సది, అమ్ముకుంటి సమ్మయ్య, నర్రా శంకరయ్య, దొరగోర్ల రవిందర్, బాస కొమురయ్య, కోటేశ్, సంజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## యువ పోరాట బస్సు యాత్రకు స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

*మంథని - ప్రభాతవార్త*



రాష్ట్రంలోని యువజనులను చైతన్యపర్చటానికి యువజన కా ంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అ ధ్యక్షుడు శివసేనరెడ్డి చేపట్టిన యువ పోరాట బస్సుయాత్ర ఆదివారం పెద్దపల్లి జిల్లాకు చేరుకోవటంతో జిల్లా యూత్ కాంగ్రెస్ పక్షానప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు బస్సుయాత్రకు స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డిని శాలువతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ యువ పోరాట బస్సు యాత్ర ద్వారా జిల్లాలోని యువకులను మరింత చైతన్యవంతుల్ని చేయటం జరుగుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు.

# ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో పెద్దపట్నం మహోత్సవాలు





**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయ ఈవో బి. సదయ్య స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య అలాగే వేద పండితులతో గణపతి పూజ, పుణ్య ఆలోచన, మంటప స్థాపన, శ్రీ వీరభద్రా ఆరాధనతో కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దపట్నం మహోత్సవం సందర్భంగా భక్తులు నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. కొందరు భక్తులు ప్రతి సంవత్సరం పెద్దపట్నం బ్రహ్మోత్సవాలు సందర్భంగా డప్పు చప్పుళ్ళతో శివ సత్తుల పూనకాలతో బోనం ఎత్తుకుని ఆలయం నుండి పోచమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా బయలు దేరి పోచమ్మ దేవతకు మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయంలో ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేసి శ్రీ మల్లిఖార్జున స్వామి కథ భక్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా దేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ ఈవో బి. సదయ్య, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఆలయ కమిటి మాజీ డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, కనికి రెడ్డి సతీష్, మెడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకట స్వామి, బత్తుల రమేష్, కర్రె కుమారస్వామి, మూడెత్తుల శ్రీనివాస్, రౌతు సువర్ణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాటు చేశారు. తదితర నాయకులు భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ జగదీశ్వర్, ఆలయ బందోబస్తు ఇంచార్జీ జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణ, పోత్కపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## జిల్లెల్లలో జడ్పిటిసి మంజుల సంచలన వ్యాఖ్యలు

- మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో మూడోసారి జడ్పిటిసి బరిలో ఉంటా
- ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయంలోకి వచ్చాం
- పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం
- ఆస్తులు అమ్ముకున్నాం తప్ప సంపాదించలే



**తంగళపల్లి, ప్రభాతవార్త:** మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో మూడోసారి జడ్పిటిసి బరిలో ఉంటామని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయంలోకి వచ్చామని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని, ఆస్తులు అమ్ముకున్నాం తప్ప ఏం సంపాదించలేమంటూ తంగళపల్లి మండలంలోని జిల్లెల్లలో జడ్పిటిసి మంజుల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు గ్రామంలో జడ్పి నిధులు 6 లక్షల రూపాయలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ అండ, మండల ప్రజల ఆశీర్వాదం తమకు పుష్కలంగా ఉందన్నారు. పార్టీ మారుతారు, టికెట్ రాదంటూ కొందరు తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారి పదవులు అనుభవిస్తున్నది మీరు, మేము కాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రి కేటీఆర్ అండదండలతో మూడోసారి జడ్పిటిసిగా బరిలో ఉంటామంటూ వ్యాఖ్యానించారు. నన్ను గెలిపించిన ప్రజలకు నేను ఒక సేవకురాలినే, వాళ్లే నా దేవుళ్లు అని అన్నారు. రాజకీయాల్లోకి రాకముందు మా ఆస్తులు ఎన్ని, ఇప్పుడు ఎన్ని ఉనా ్నయని చూసుకోవచ్చు అన్నారు. కొబ్బరికాయ కొట్టడంలో, రిబ్బన్ కట్ చేయడంలో ముందుండే వాళ్లకు ఒకటే చెబుతున్నా... మంత్రి కేటీఆర్ నాపై విశ్వాసం ఉంచారు. మళ్లీ టికెట్ నాకే వస్తుందన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అన్నారు. సర్పంచులు మాట్ల మధు, వేణు గోపాలరావు, ఎంపిటిసి వెంకట్‌రావు, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్లు దేవదాస్, భాస్కర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సింగిల్విండో డైరెక్టర్లు విజయేందర్ రెడ్డి, అనిల రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజిరెడ్డి, బిఆంఎస్ నాయకులు సరస్వతి, శంకర్, సతీష్‌గౌడ్, తిరుపతి యాదవ్, పూర్ణ, భాగయ్య, శ్రీనివాస్, రషీద్, అఫ్రోజ్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ హౌజ్ అరెస్టు

- భారీగా మోహరించిన పోలీసులు
- పోలీసుల కండ్లు గప్పి చేరుకున్న నరేందర్‌రెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆరువందల డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లు నాలుగు సంవత్సరాలు గడిచినా పూర్తి చేయకుండా పేదల ఇండ్లపై నిర్లక్షం వహిస్తున్న దానికి నిరసనగా అక్కడే వంటా వార్పు కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి భారీగా పోలీసులు మోహరించి ఎక్కడికక్కడ అరెస్టులకు పాల్పడ్డారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణను అరెస్టు చేసి సిటీసికి తరలించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పోలీసుల కళ్ళు గప్పి ఎట్టకేలకు చింత కుంట డబుల్ బెడ్ రూమ్ ప్లాట్ల వరకు చేరుకున్నాడు. పోలీసులు అడ్డుకొని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో పోలీసులతో తోపులాట వాగ్వివాదం జరిగింది. అనంతరం నరేందర్‌రెడ్డితో పాటు నాయకులను కార్యకర్తలను సిటీసికి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, సమద్ నవాబ్, ఎండి. తాజ్, శ్రవణ్‌నాయక్, పులి ఆంజనేయులు, కొరివి అరుణ్‌కుమార్, వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కమ్రొద్దిన్, ఎస్ఏ మోసిన్, కుర్ర పోచయ్య, లింగం పల్లి బాబు, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, బత్తినీ చంద్రయ్య, బాలబద్రీ శంకర్, నేహాల్ అహ్మద్, మెతుకు కాంతయ్య, దన్న సింగ్, దీకొండ శేఖర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, తమ్మడి ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

# జర భద్రం

- వాన కాలం, వ్యాధుల కాలం - సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం
- పల్లెల్లో బ్లీచింగ్ చల్లించడం మరిచిన కార్యదర్శులు
- పర్యవేక్షించని ఉన్నతాధికారులు - రోడ్ల పైనా, గుంతల్లో నిలుస్తున్న వర్షం నీరు
- దోమలకు, ఈగలకు నిలయాలు - రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** వాన కాలం వచ్చిందంటే వ్యాదుల కాలం వచ్చినట్లే.. దానితో పాటు సీజన్ వ్యాధులను తీసుకవస్తుంది. ఏమాత్రం ఆజాగ్రత్తగా ఉన్నమాంటే చాలు రోగాలు బారిన పడాల్సిందే. జర భద్రంగా ఉంటేనే రోగాలు మనకు దూరంగా ఉంటాయి. కోనరావుపేట మండలంలో వర్షాలు కురియడంతో పారిశుద్ధ్య పనులు లోపించి, రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. మురికి కాల్వలు లేని ప్రదేశాల్లో మురుగు నీరంతా రోడ్ల పై ప్రవహిస్తూ, దుర్వాసన వెదజల్లుతోంది. ప్రతి ప్రాంతాల్లో గుంతలు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలిచి దోమలు, ఈగలకు నిలయాలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో కీటక జనిత వ్యాధులతో పాటు సీజనల్ వ్యాధులైనా మలేరియా,డెంగీ,టైపాయిడ్ లాంటివి వ్యాపించే ప్రమాదం లేకపోలేదు. పల్లెల్లో ప్రస్తుతం పారిశుద్ధ్యం పనులు లోపిస్తున్నాయి. దీనికి నిదర్శనంగా శనివారం నిజామాబాద్ గ్రామంలో డ్రై డే ఫ్రైడే సందర్భంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో గౌతంరెడ్డి అధికారుల పనితీరు పై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. ఈ సీజన్‌లో నీరు కాలుషితం అయితే చాలు అతిసారా వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. గ్రామాల్లో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసినప్పటికి, వాటి నిర్వహణ బాధ్యత అధికారులు, పాలకులు గాలికి వదలడంతో శుద్ధమైనా నీరు ప్రజలకు అందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకునేలా ఉన్నతాధికారులు చొరవ చూపాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. చికెన్ గున్యా లాంటి వ్యాధితో జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇది కూడా దోమకాటు ద్వారానే వస్తోంది. కాళ్లు,చేతుల్లో కీళ్ల నొప్పులు అధికంగా వేధిస్తాయి. దోమ కుట్టిన 3 రోజుల నుంచి 7 రోజుల మధ్యలో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. మొదటగా తలనొప్పి తీవ్రంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో కీళ్లవాపు కూడా వచ్చి జ్వరం తగ్గినా కానీ కొన్ని వారాల నుంచి ఏడాది పాటు నొప్పులు ఉంటాయి. లక్షణాలను బట్టి వైద్యులు వ్యాధిని గుర్తిస్తారు. దీనికి ప్రత్యేక చికిత్స లేదు. కొన్ని జ్వరాల మాదరిగానే చికిత్స చేస్తారు. పూర్తిగా నయం అయ్యేవరకు వైద్యుల పర్యవేక్షణలో తప్పని సరిగా ఉండాలి. వీటితో పాటు మలేరియా వ్యాధి కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది. మలేరియాను కలుగజేసే జీవి ప్లాస్మోడియం ప్రాణాంతకమైనా ఎనాపిలిస్ దోమ దీనికి కారణం. ఈ వ్యాధి అడ ఎనాపిలిస్ దోమకాటుకు గురైనా వారిలో దాదాపు 10 రోజుల నుంచి 15 రోజుల మధ్య మలేరియా వ్యాధి లక్షణాలు బయట పడుతాయి. చలితో కూడిన తీవ్రమైనా జ్వరం, వణుకు, వాంతులు, తలనొప్పి అధికంగా ఉండి, రాత్రి వేళ్లలో జ్వరం ఎక్కువగా వస్తుంది. దీని పట్ల కూడా ప్రజలు వానకాలంలో అప్రమత్తంగా ఉండాలి. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నీటి నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి నిత్యం గోరు వెచ్చని తీసుకోవడంతో రోగాల బారిన పడకుండా ఉంటామని వైద్యులు సూచిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వానలకు ఎక్కడిక్కడ మురుగు కట్టన నీటితో పాటు అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తోంది. దోమలకు అవాసాలుగా మారుతున్నాయి. అదేవిధంగా చెత్తకుప్పలు,మురుగు కాల్వలు పేరుకుపోయి, వాటికి అవాసాలుగా మారుతున్నాయి. వ్యాధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన దవాఖానాల్లో లక్షల్లో వైద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. వ్యాధుల నుంచి తప్పించుకునేందుకు కేవలం అప్రమత్తంగా ఉండడంతో పాటు ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండడంతో పాటు, చిన్నపిల్లల విషయంలో మాత్రం మరింతా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో మరింతా అవగహన కల్పించాల్సిన వైద్య అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు రోగాల బారిన పడే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామల్లో పారిశుద్ధ్యం పైనా అవగహన కల్పించి, రోగాల బారిన ప్రజలు పడకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.











